


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక


ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 158 | ఆదివారం 15 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 158 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 SUNDAY february 2026 PAGES : 8 Rs :2-00


## ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ

### బడ్జెట్‌పై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు



అమరావతి:ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు (తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మో టివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

## శివతత్వ చీరలు ధరించి సీఎం చంద్రబాబును కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రేపటి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు శివతత్వానికి ప్రతీకగా ఉన్న చీరలను ధరించి సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వీరంతా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఒకే రకమైన వస్త్రధారణతో అసెంబ్లీకి విచ్చేసిన మహిళా ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవితతో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళా నేతలు ఈ విధంగా ప్రత్యేకతను చాటడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, అసెంబ్లీ లాబీల్లో ఈ మహిళా ప్రజాప్రతినిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను కూడా కలిసి మాట్లాడారు. దీంతో శాసనసభ ప్రాంగణంలో సందడి వాతావరణం కనిపించింది.

## ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

**బీఆర్ఎస్ పార్టీకి కవిత హెచ్చరిక**

**తాము రాజకీయ పార్టీగా మారబోతున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ ట్రోలింగ్ చేసిందని ఆగ్రహం**

**బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోవాలని కవిత సూచన**

**వడ్డేపల్లిలో ఏఐఎఫ్‌బీ, తెలంగాణ జాగృతి కలిసి విజయం సాధించిందన్న కవిత**



హైదరాబాద్:తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా చేసుకున్న వారికి ఒకటే విషయం చెబుతున్నానని, ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. ఇప్పుడే తొందరపడి మాట జారవద్దని, తమపై కారుకూతలు కూయవద్దని బీఆర్ఎస్ వారిని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ తప్పులను సరిదిద్దుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, గతంలో 90 శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఈసారి 16 స్థానాలకే పరిమితమైందని కవిత గుర్తు చేశారు. ప్రజల మద్దతును ఎందుకు కోల్పోయామో బీఆర్ఎస్ ఆలోచించాలని సూచించారు.ఉత్తర తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పనిచేసిందని కవిత ఆరోపించారు. ఆ రెండు పార్టీల పొత్తుకు ఇది తొలి మెట్టు అన్నారు. కాంగ్రెస్ పార్టీతో మిలాఖత్ అయిన సీపీఐకి కొత్తగూడంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతివ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై సాంబశివరావు చేసిన ఆరోపణలను అంగీకరిస్తున్నారా అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేకపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేశారని అన్నారు. ఆ లోటును తెలంగాణ జాగృతి భర్తీ చేస్తుందని కవిత పేర్కొన్నారు. బీజేపీ కరీంనగర్‌లో తప్ప ఎక్కడా గెలవలేదని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ రూ.30 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తమకు 17 స్థానాలు రావడమే చాలా ఎక్కువ అన్నట్లుగా కేటీఆర్ మాట్లాడటం విచిత్రమని కవిత అన్నారు.గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబంధనలను ఉల్లంఘించారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.

**వడ్డేపల్లి మున్సిపాలిటీ విజయంపై కవిత**

జాగృతి రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించిన తర్వాత తమ పార్టీకి చెందిన నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారని అన్నారు. తక్కువ సమయంలోనే ప్రజలు తమను ఆదరించారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి, ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ కలిసి పోటీ చేసి అద్భుత విజయాన్ని సాధించాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తాము 40 వార్డులు గెలుచుకున్నామని అన్నారు.అధికారికంగా 33 స్థానాల్లో తమ అభ్యర్థులు విజయం సాధించారని, మరో 7చోట్ల సాంకేతిక కారణాల వల్ల స్వతంత్రులుగా గెలిచారని వెల్లడించారు. ముఖ్యంగా వడ్డేపల్లి మున్సిపాలిటీలో తమకు స్పష్టమైన మెజారిటీ వచ్చిందని కవిత వెల్లడించారు.తమ విజయంలో తెలంగాణ జాగృతి ప్రమేయం లేదని ఏఐఎఫ్‌బీ నాయకుడు వడ్డేపల్లి శ్రీనివాసులు నిన్న ప్రకటించారు. అయితే ఈరోజు కవిత ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి అంబటి బోజిరెడ్డి, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించడం గమనార్హం. వడ్డేపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ జాగృతి, ఏఐఎఫ్‌పీ కలిసి కైవసం చేసుకున్నాయని కవిత స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

**అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం: మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్: తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.


## తెలంగాణలో రెండు చోట్ల గెలవడంపై స్పందించిన జనసేన పార్టీ




హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో రెండు చోట్ల గెలవడం సంతోషకరమని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని జనసేన పార్టీ తెలంగాణ విభాగం ప్రకటించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో జనసేన ఉనికిని చాటుకున్న విషయం తెలిసిందే. ఆ పార్టీ రెండు చోట్ల విజయం సాధించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలలో 330 పైగా అభ్యర్థులు పోటీలో నిలిచారని తెలిపారు. మంచిర్యాల్ కార్పొరేషన్‌లో 34వ డివిజన్ నుండి జనసేన కార్పొరేటర్ అభ్యర్థి అగ్గు సాగర్ 31 ఓట్ల మెజార్టీతో, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో 14వ వార్డు నుండి 29 ఓట్ల మెజారిటీతో ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు విజయం సాధించారని తెలిపారు.మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీకి ఓటేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల కోసం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, వీర మహిళలు అందరూ ఎంతో కష్టపడి పనిచేశారని అన్నారు. తక్కువ సమయంలోనే పార్టీ గెలుపు కోసం ఎంతో శ్రమించిన వారందరికీ ఆయన పవన్ కళ్యాణ్ తరఫున, రాష్ట్ర నాయకుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ పార్టీ ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, రెండు చోట్ల గెలవడం సంతోషకరమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో పవన్ కల్యాణ్ పార్టీని స్థాపించారని పార్టీ రాష్ట్ర నాయకులు రాజలింగం అన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.పార్టీని మరింత బలోపేతం చేస్తామని సీనియర్ నాయకుడు ఆర్కే సాగర్ అన్నారు. తెలంగాణలో జనసేన బోణీ కొట్టిందని మరో నాయకుడు ప్రేమ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని అన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

**నైతిక విజయం తమదే అన్న వేముల**



నిజామాబాద్:మామున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి గెలిచిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలదే అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధన లకు విరుద్ధంగా అధికార యంత్రా ంగాన్ని దుర్వినయోగం చేశారని అన్నారు. రాత్రింబవళ్లు నోట్ల కట్టలు పంపిణీ చేశారని, మద్యాన్ని ఏరులై పారించారని ఆరోపించారు. కొన్నిచోట్ల రిగ్గింగ్ చేయడంవల్లే అక్కడ గెలిచారని తెలిపారు. అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికల్లో గెలిస్తే అది విజయం కాదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ పార్టీ సాంకేతికంగా విజయం సాధించిందే తప్ప నైతికంగా గెలిచింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రె స్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తూ, మద్యం, డబ్బులు, చీర లు పంపి ణీ చేసిందని, అన్ని అవాంతరాలను ఎదుర్కొని బీఆర్ఎస్ అభ్యర్థులు వీరోచితంగా పోటీలో నిలిచారన్నారు.ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓడినా, గెలిచినా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపకాలతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని ఆరోపించారు. అయినప్పటికీ మెజార్టీ సీట్లు సాధించలేకపోయిందని తెలిపారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# సమాజ సేవకు విలువనిచ్చి గ్రామ బాట పట్టిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 14: కళాశాలలో తరగతి గదుల్లో కూర్చోవాల్సిన విద్యార్థులు సమాజ సేవకు విలువనిచ్చి గ్రామాలలో పల్లె బాట పట్టారు. డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో చెరుకూరు, కొత్తపాలెం గ్రామాలలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ఒక వారం రోజులపాటు ఫైనల్ ఇయర్ వ్యవసాయ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్షేత్రస్థాయికి వెళ్లి గ్రామాలలో శ్రమదానం చేస్తున్నారు. ప్రజలతో మమేకమై పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య పరిరక్షణ ఆరోగ్యం తదితరాలపై అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా శనివారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ఆరోగ్య హాస్పటల్ డాక్టర్ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో సుమారు 80 మంది ప్రజలకు వైద్య సేవలు




చేసి ఉచిత మందులను పంపిణీ చేశారు. జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రత అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా కూరగాయల సాగులో సేంద్రియ ఎరువులో వినియోగించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. సైబర్ నేరాలపై కూడా గ్రామంలోని ప్రజలకు యువతకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామ వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్లాస్టిక్ నిరోధిద్దాం ప్లాస్టిక్ వలన నష్టాలు అనే అంశంపై ర్యాలీ చేసి గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ డి విజయ్ కుమార్, డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల అధ్యాపకులు కెవిఎస్ కార్తీక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడ, మగని తేడా లేకుండా పిల్లలందరూ చదువుకోవాలి

## జిల్లాలో ఉన్న యానాది కుటుంబాలను సర్వే చేయాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 14 : సామాజిక న్యాయం, సమానత్వం, పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదర సంజీవయ్యని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు దామోదర సంజీవయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం మరియు పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదర సంజీవయ్య ని ఆదర్శంగా తీసుకోవాలని మనందరం పని చేయాలన్నారు.1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లాలో జన్మించిన సంజీవయ్య సాధారణ కుటుంబంలో పుట్టి, స్వీయ ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగారు. కష్టపడి చదువుకొని న్యాయవాదిగా స్థిరపడి, అనంతరం ప్రజాసేవలో ప్రవేశించారు. ఆయన 1960 నుండి 1962 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు.దామోదర సంజీవయ్య భారతదేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. ఆయన పదవీకాలంలో విద్య, వ్యవసాయం, ఉద్యోగ అవకాశాల విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చారు. పేదల సంక్షేమం, సామాజిక సమగ్రత కోసం ఆయన తీసుకున్న చర్యలు ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.ఆడ,మగని తేడాలేకుండా ఓపికతో తల్లిదండ్రులు పిల్లలను చదివించాలన్నారు. చదువుతూనే వారి జీవన ప్రమాణాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. జిల్లా లోని 20 మండలాలలో ఉన్న యానాది కుటుంబాలను పూర్తి గా సర్వే చేయాలన్నారు. యానాది కుటుంబాలు ఎన్ని ఉన్నాయని, అందులో ఎంత మందికి ఆధార్,రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు ఉన్నాయా లేవాని పూర్తి సర్వే చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారిని ఆదేశించారు. ముఖ్యంగా ఆధార్ కార్డు ఉంటేనే ప్రభుత్వ పేదలకు అందజేసే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డి ఆర్ ఓ, ఉప కలెక్టర్ లవన్న, సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి డ్వామా పి డి,విజయలక్ష్మి,విద్యుత్ శాఖ,ఎస్ ఈ.ఆంజనేయులు, డి ఎస్ డి ఓ.శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జునరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్ సి,ఎస్టీ సంఘాల నాయకులు దేవర కొండ రాము, డాక్టర్ చారువా తదితరులు పాల్గొన్నారు.

# 2026-2027 బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి ఒక బ్లూ ప్రింట్ :గొట్టిపాటి లక్ష్మీ



ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి ఒక 'బ్లూప్రింట్' అని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కొనియాడారు. ఈ బడ్జెట్ కేవలం గణాంకాల పుస్తకం కాదని, కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే మార్పు అని ఆమె అభివర్ణించారు. ఒక ప్రకటలో తెలియజేస్తూ... రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం దాదాపు రూ. 3,32,205 కోట్లతో భారీ బడ్జెట్‌ను రూపొందించడం హర్షించదగ్గ విషయం.ముఖ్యంగా మూలధన వ్యయం కోసం రూ. 53,915 కోట్లు కేటాయించడం రాష్ట్ర మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోంది.గ్లోబల్ మార్కెటింగ్ యాక్సెస్, మైక్రో ఇరిగేషన్, రోడ్ల ఆధునీకరణ ద్వారా రైతులను వ్యాపారవేత్తలుగా మార్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై కేవలం రూ. 2000 కోట్లు కూడా ఖర్చు చేయలేదని, కానీ కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 8000 కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. ఈ బడ్జెట్ 2047 విజన్ డాక్యుమెంట్‌కు ఒక దిశానిర్దేశం అని, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమమే పరమావధిగా విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలను బలోపేతం చేసే విధంగా ఉందని తెలిపారు. ఈ బడ్జెట్‌లో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కొత్తగా వచ్చే పారిశ్రామిక వాడలు, కంపెనీల ద్వారా మన యువతకు ఇక్కడే ఉపాధి దొరుకుతుంది. బతుకు తెరువు కోసం మన వాళ్లు వేరే ఊళ్లకు వలస వెళ్లే అవసరం రాకూడదనేది ఈ బడ్జెట్ ముఖ్య ఉద్దేశం. సాగు భూమిని భారీగా పెంచి, రైతులకు మైక్రో ఇరిగేషన్ ద్వారా నీరందిస్తాం. పండించిన పంటను వేగంగా మార్కెట్‌కు పంపడానికి రోడ్లను బాగు చేస్తున్నాం. రైతులకు మంచి ధర వచ్చేలా గ్లోబల్ మార్కెట్‌తో లింక్ చేస్తున్నాం. గత ప్రభుత్వం మన ప్రాజెక్టులను గాలికొదిలేసింది. కానీ మన ముఖ్యమంత్రి గారు 18 వేల కోట్ల రూపాయలను సాగునీటి కోసం కేటాయించారు. సమ్మర్ వస్తున్నా కూడా నీటి బొట్టు వృథా కాకుండా పొదుపు చేసి, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రైతన్నను ఆదుకుంటాం.వైకాపా నాయకుల తీరు చూస్తుంటే వింతగా ఉంది. బడ్జెట్ అనేది అసెంబ్లీలో ఇవాళ (ఫిబ్రవరి 14న) ఉదయం 11:15 నిమిషాలకు ప్రవేశపెట్టారు. కానీ వీళ్లు మాత్రం 13వ తేదీనే మైకుల ముందు కూర్చుని 'బడ్జెట్ బాలేదు' అని విశ్లేషణలు మొదలుపెట్టారు. గవర్నర్ ప్రసంగానికి, బడ్జెట్ ప్రసంగానికి తేడా తెలియకుండా మాట్లాడటం ఏంటి? విమర్శించడం తప్ప వీరికి మరో పని లేదు. ఎవరో ఒకరు వీరికి బడ్జెట్ గురించి అవగాహన కలిపిస్తే మంచిది. ఈ బడ్జెట్‌లో మన ప్రభుత్వం పోలీస్ శాఖ సంక్షేమానికి చాలా ప్రాధాన్యత ఇచ్చింది. కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు ప్రతి ఒక్కరి మేలును ముఖ్యమంత్రి ఆలోచించారు. పోలీసుల ప్రాణాలకు రక్షణగా ఇన్సూరెన్స్ సౌకర్యాలను పెంచడం జరిగింది. మన రాష్ట్రం గంజాయి లేని, డ్రగ్స్ లేని రాష్ట్రంగా మారాలి. యువత, మహిళలు ప్రశాంతంగా ఉండాలి. ఆ లక్ష్యం కోసమే పోలీస్ శాఖను బలోపేతం చేస్తున్నాం. మహిళల సంక్షేమం, శాంతిభద్రతల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలను ప్రతి ఒక్కరు స్వాగతిస్తున్నారు. 2047 నాటికి మన ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడానికి ఈ బడ్జెట్ ఒక బలమైన నాంది. ఇలాంటి బడ్జెట్‌ను విమర్శించడం వైకాపా నాయకుల అవివేకమన్నారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలియజేసారు.

# శ్రీశైలం మల్లన్నకు చీరాల చేనేత తలపాగా

- మహాశివరాత్రి రోజు అలంకరణ
- నాలుగు తరాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 14: మహాశివరాత్రి పర్వదినాన శ్రీశైలం మల్లన్నకు స్వయంగా వస్త్రాన్ని నేసి స్వహస్తాలతో శివయ్యకి (శ్రీశైలం దేవస్థానం శిఖరం) అలంకరించే దివ్యమైన అవకాశం చీరాల మండలం హస్తినాపురం గ్రామానికి చెందిన సామాన్య చేనేత కుటుంబీకులు పృధివి వంశస్థులకు దక్కింది. తలపాగా వస్త్రాన్ని మగ్గంపై తయారు చేసి మహాశివరాత్రి రోజున మల్లన్నకు అధికారికంగా సమర్పించడం పూర్వజన్మ సుకృతం అని తలపాగా వస్త్ర తయారీదారు, చేనేత కార్మికుడు పృధివి సుబ్బారావు మీడియాతో తెలిపారు.



వారసత్వంగా లభించిన ఈ అవకాశాన్ని నాలుగు తరాలుగా ఆచరిస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు. తన తండ్రితో పాటు సుబ్బారావు గత 30 సంవత్సరాలుగా తల పాగా అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. సుబ్బారావు తండ్రి వెంకటేశ్వర్లు అరవై సంవత్సరాలు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు, ఆయన మరణానంతరం నాలుగవ తరానికి చెందిన సుబ్బారావు ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. పృధివి వంశస్థులు గత 150 సంవత్సరములకు పైగా తలపాగా తయారుచేసి దేవస్థానానికి సమర్పించటం, శ్రీశైలం శిఖరానికి అలంకరించటం ఆనవాయితీగా జరుగుతుందని పృద్వి వంశానికి చెందిన వృద్ధులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం రోజున అలంకరణ కార్యక్రమంలో పృధివి వంశానికి చెందిన సుమారు 40 మంది రక్తసంబంధీకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# సంగమేశ్వరపురం ప్రాజెక్టుకి బడ్జెట్ లో రూ.25 కోట్లు నిధులు

రాయల్ జర్నలిజం ( కొండపి) ఫిబ్రవరి 14 :సంగమేశ్వరపురం ప్రాజెక్టుకి బడ్జెట్ లో రూ. 25 కోట్లు కేటాయింపునిధుల కేటాయింపు పట్ల మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హర్షం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డా. స్వామి ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలం సంగమేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ. 25 కోట్ల కేటాయించటం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ.... సంగమేశ్వరపురం ప్రాజెక్టుకి బడ్జెట్ లో రూ.25 కోట్లు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు. ఈ ప్రాజెక్టు ద్వారా కొండపి నియోజకవర్గంలోని 10 వేల ఎకరాలకు సాగునీరు, 60 గ్రామాలకు తాగునీరు అందుతుంది. వైసీపీ హయాంలో సంగమేశ్వరపురం ప్రాజెక్టుని పట్టించుకున్న పాపాన పోలేదు. కూటమి ప్రభుత్వంలో సంగమేశ్వరపురం ప్రాజెక్టుని పూర్తిచేసి కొండపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105 జయంతి



రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 14 : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవ య్య జీవితాన్ని స్ఫూర్తిగాతీసుకోవాల ని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రజలకుపిలుపు నిచ్చారు. శనివారం దామోదర సంజీవ య్య 105వజయంతి సందర్భంగా కలెక్టరేట్ ఎదురు ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రాజబాబు, ఒంగోలుపార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దామోదర సంజీవ య్య ఆంధ్రప్రదే శ్ తొలి ముఖ్యమంత్రి గాపని చేశారని అన్నారు. దామోదర సంజీవయ్య బాల్యం నుండి అనేక కష్టాలు పడి ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. దామోదర సంజీవ య్య చదువు ద్వారానే ఏదైనా సాధించవచ్చునని గ్రహించి చిన్నతనం నుండి సామాన్య జీవితంగడిపి ఉన్నత స్థాయికి ఎదిగార న్నారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ కల్పనకుమారి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్.రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ సీతారామ య్య, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేషు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పు వరపు సుచిత్ర, జిల్లా సాంఘి కసంక్షేమశాఖ అధికారి లక్ష్మణ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వ రరావు దళిత సంఘాల ప్రతినిధులు నీలం నాగేంద్ర, యాదాల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు




రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 14: వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్ ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు శనివారం స్థానిక బండ్లమెట్ట కార్గిల్ స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్స్ అధ్యక్షులు శిఖాకొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచమంతా వాలెంటైన్స్ డే పేరిట ప్రేమ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న వేళ 2019 సం. ఫిబ్రవరి 14న పాకిస్తాన్ ప్రేరేపిత జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ సభ్యులు చేసిన దాడిలో భారత దేశ సిఆర్పిఎఫ్ జవాన్లను వాహనాలపై ఆత్మహుతి దాడి జరుగుగా 40 మంది జవానులు మరణించారు, 35 మంది జవానులు తీవ్ర గాయాల బారిన పడ్డారని, వారికి సంస్థ ద్వారా బండ్లమెట్టలోని కార్గిల్ స్థూపం వద్ద వారి ఆత్మలకు శాంతి చేకూరేలా ప్రార్థించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ దొరడ్ల శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి సినీగేపల్లి నాగాంజనేయులు అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో దర్శి మనోహర్ చంద్రశేఖర్, సిహెచ్ సత్యనారాయణ, దొరడ్ల శ్రీనివాసరావు, వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్స్ అధ్యక్షులు శిఖాకొల్లి సత్యనారాయణ, కార్యదర్శి సినిగేపల్లి నాగాంజనేయులు కోశాధికారి వలేటి ఠాగూర్, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం, భూమా శ్రీనివాసులు, నేరెళ్ల శ్రీనివాస్ రావు, ధనిశెట్టి రామునాయుడు, రాంబాబు, సీతామహాలక్ష్మి, పొలపల లక్ష్మీ నారాయణ, గుంటూరి రవి తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# సామాన్యులకు, బడుగు బలహీన వర్గాలకు భరోసాగా పోలీస్ యంత్రాంగం ఉండాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 14:తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి, తన స్వయంకృషితో దేశ రాజకీయాల్లో ధ్రువతారగా వెలిగిన దామోదరం సంజీవయ్య జీవితం ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యువతకు ఆదర్శనీయమని జిల్లా ఎస్పీ తెలిపారు. 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో మునెయ్య, సుంకలమ్మ దంపతులకు జన్మించిన సంజీవయ్య చదువులో ఎంతో ప్రతిభ కనబరిచారు. 1938లో ఎస్.ఎస్.ఎల్.సి (రా.నా.నా.జ)లో జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణులై, మద్రాసులో న్యాయవిద్యను అభ్యసించారని తెలిపారు.కేవలం 38 సంవత్సరాల పిన్న వయసులోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన హయాంలో తీసుకువచ్చిన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి ఆయన విశేష కృషి చేశారన్నారు. భూసంస్కరణల విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు విప్లవాత్మకమైనవని, రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల విస్తరణకు ఆయన ఎంతో ప్రాధాన్యతనిచ్చారన్నారు.సంజీవయ్య



కేంద్ర మంత్రిగా పనిచేసిన కాలంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను తీసుకువచ్చారని తెలిపారు. రెండు పర్యాయాలు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి, పదవిని ఒక బాధ్యతగా భావించి నిజాయితీగా సేవ చేసిన నిస్వార్థ రాజకీయ నాయకుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేకూరాలని ఆయన తపించారని, పోలీస్ యంత్రాంగం కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తూ సామాన్యులకు, బడుగు బలహీన వర్గాలకు భరోసాగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ సీఐ జి.నారాయణ, సోషల్ మీడియా సీఐ డి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం

రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 14 : వీజూా భవన్ నందు బహుజనుల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ రౌండ్ టేబుల్ సమావేశం నకు జిల్లాలో ఉన్నటువంటి అన్ని బహుజన రాజకీయ పార్టీల నాయకులు, జిల్లాస్థాయి ఉద్యమ సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు హాజరు అయినారు.ఈ కార్యక్రమమునకు శ్రీ చిట్టి మాల సంపత్ కుమార్ గారు అధ్యక్షత వహించారు.ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో రాజకీయ పాలనలు ప్రజాస్వామ్య భద్రంగా కాకుండా, రాజ్యాంగబద్ధంగా కాకుండా, పాలకుల సొంత అజెండాలతో కొనసాగుతూ ఉన్నాయి.ఎన్నికల సమయంలో వట్టి వట్టి కల్లబొల్లి మాటలు చెబుతూ తీర్చరాని, తీర్చలేని హామీలను ఇస్తూ, గెలిచి గద్దెనెక్కిన తర్వాత హామీలు, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం పక్కన పెట్టి, వారి వారి సొంత అజెండాలను అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను ఖూనీ చేస్తూ, కాలరాస్తూ ఉన్నటువంటి ఈ దగా పాలనలకు చమర గీతం పాడాలని బహుజన సంఘాల ఐక్యవేదిక కమిటీ తీర్మానించడం అయినది.స్వాతంత్ర్యం వచ్చి నేటికీ 80 సంవత్సరాలు పూర్తి అవుతున్న పేదరికం, విద్య, వైద్యం, ఉపాధి, వసతి అనేవి కాగితాలకు, ప్రెస్ మీట్ లకు మాత్రమే పరిమితం అయినాయి. హక్కులు అనేవి భూతద్దంలో చూసినా కనపడని పరిస్థితిగా ఉన్నది. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలు వారి వారి మనోభావాలను తెలుపుకునే పరిస్థితి కనుమరుగవుతూ ఉన్నది కాబట్టి ప్రత్యామ్నాయ రాజకీయాలు ఆంధ్ర రాష్ట్రంలో అవసరం.ఇలాంటి దగాపాలనలు ఇకమీదట చెల్లకుండా ఉండేటందుకు కోసం యావత్ రాష్ట్రంలోని లిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ లక్ష్యంతో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు అన్నీ కూడా ఏకము అయి ఒకటిగా ముందుకు నడవాలని తీర్మానించడం అయినది. ఇదే క్రమంలో కొన్ని ముఖ్యమైన తీర్మానాలు కూడా బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేసినారు.

1, బహుజన కూటమి మరియు నిర్మాణం
2, మార్చి 15వ తేదీ కాన్సీరామ్ జయంతిని బహుజన దినోత్సవం గా ప్రకటిస్తూ బహుజన కూటమి ద్వారా సదస్సు నిర్వహించుట
3, ప్రకాశం జిల్లాలో ఉన్న 60 సంవత్సరాలు నిండిన దళిత నాయకులకు మరియు అంబులెన్స్ డ్రైవర్లకు మార్చి 15వ తేదీ సన్మాన కార్యక్రమం నిర్వహించబడును.
4, మార్చి 15వ తేదీ రాష్ట్రస్థాయి బహుజన ఫ్రంట్ యొక్క కమిటీ ఏర్పాటు
5, రాజ్యాధికార సాధన లక్ష్యంగా బహుజన కూటమి రాష్ట్రంలో నిర్మించడం.

ఈ యొక్క తీర్మానాలు ఏకగ్రీవంగా రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించడం జరిగినది.

ఈ సమావేశంలో బహుజన రాజకీయ కూటమిగా ఏర్పాటు చేయడానికి అందరూ అంగీకరించడం జరిగినది. ప్రకాశం జిల్లా ను ఆదర్శంగా తీసుకొని పనిచేయడానికి ఈ రాజకీయ కూటమికి కన్వీనర్ గా ఖఎ కృష్ణారావు గారిని, కో కన్వీనర్ గా చనమాల కోటేశ్వరరావు గారిని నిర్ణయించి తీర్మానించడం జరిగినది.

# పార్టీ మారిన పలువురికి తప్పని ఓటమి

## ఓటుతో ప్రజలు దూరం పెట్టిన వైనం

హైదరాబాద్,: పదవుల కోసం ఇష్టారీతిన పార్టీలు మారిన నేతలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు గట్టిగా బుద్ధిచెప్పారు. పలు జిల్లాల్లో పార్టీ మారిన వారిని ప్రజలు తిరస్కరించారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి, అసవరాలు తీరగానే అవతలి పార్టీలకు వెళ్లిన పలువురికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు షాకిచ్చారు. నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌కు చెందిన వేంరెడ్డి రాజు గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్ తరఫున కౌన్సిలర్‌గా గెలిచారు. దాంతో అతడికి బీఆర్ఎస్ పార్టీ ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. పార్టీలో మున్సిపల్ ఛైర్మన్ పదవి అనుభవించిన అతను ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఆయన తన భార్య వేంరెడ్డి సంధ్యను కౌన్సిలర్‌గా బరిలో దించారు. 16వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన ఆమెను ఏకంగా 374 ఓట్ల తేడాతో ఓడించి రాజుకు దిమ్మతిరిగేలా చేశారు. మెదక్ జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా గెలిచిన గాడిపల్లి భాస్కర్‌ను ఛైర్మన్ పదవి కూడా వరించింది. 2014 నుంచి 2020 వరకు ఏకంగా ఆరేళు మున్సిపల్ ఛైర్మన్ పదవి అనుభవించాడు. అవసరం తీరిన తర్వాత బీఆర్ఎస్‌ను వదిలేసి బీజేపీలో చేరాడు. ఈ ఎన్నికల్లో ఆయన భార్య గాడిపల్లి కళ్యాణిని బీజేపీ అభ్యర్థిగా బరిలో దించాడు. కానీ ఓటర్లు కళ్లుబైర్లు కమ్మేలా షాకిచ్చారు. ఏకంగా 529 ఓట్ల తేడాతో ఓడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత ఆమెపై ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రచారం చేసినా బీజేపీ అభ్యర్థికి ప్రయోజనం దక్కలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ఛైర్మన్ పదవి అనుభవించి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి జంప్ అయిన వ్యక్తికి ఓటర్లు బుద్ధిచెప్పారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీలో మల్లెల రాజశ్రీ బీఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. ఆ తర్వాత ఛైర్‌పర్సన్ పదవి దక్కింది. బీఆర్ఎస్‌లో పదవి అనుభవించిన మల్లెల రాజశ్రీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి జంప్ అయ్యారు. ఈ ఎన్నికల్లో కూడా భీంగల్ మున్సిపాలిటీలోని 9వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే ఓటర్లు ఆమెకు షాకిచ్చారు. ఆమెపై బీఆర్ఎస్ అభ్యర్థి రవి నీలం 75 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

# పేదల కలలు శిథిలమయ్యాయి

## కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నిరుపేదల కోసం కట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు - పంపిణీ లేకుండానే ధ్వంసం



కమలాపూర్ ప్రతినిధిఫిబ్రవరి 14

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నిరుపేదల కోసం కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్ష్యాన్ని కోల్పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్ల నిర్మాణం పూర్తయ్యి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క ఇంటినీ లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడం గమనార్హం. నిర్మాణ సమయంలో డోర్లు, కిటికీలు, కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులు, ఇతర ఫర్నిచర్‌తో సక్రమంగా నిర్మించిన ఈ ఇళ్లు ఇప్పుడు మాత్రం పూర్తిగా ఖాళీగా దర్శనమిస్తున్నాయి. డోర్లు, కిటికీలు, విద్యుత్ వైర్లు మాయం కావడంతో ఇళ్లు పాడుబడ్డ గదుల్లా మారిపోయాయి.స్థానికుల కథనం ప్రకారం, ఇళ్లకు సంబంధించిన సామగ్రి ఎలా మాయమైందో ఎవరికీ అర్థం కావడం లేదని, అయితే అధికారులు మాత్రం దీనిపై స్పందించకుండా మౌనం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సరైన భద్రత లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.నిరుపేదలు అద్దె ఇళ్లలో, గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం ఖర్చు పెట్టి నిర్మించిన ఇళ్లు ఉపయోగం లేకుండా పాడవుతుండటం ప్రజాస్వామ్యానికి మచ్చగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. ప్రజాధనం ఇలా వృథా కావడం వెనుక ఎవరి బాధ్యత ఉందో తేల్చాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి గూడూరు గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిస్థితిపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుని, అర్హులైన పేదలకు ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేదంటే ప్రజా ఉద్యమాలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# పిల్లల్ని బడికి పంపండి-ప్రభుత్వ సేవలు ఉపయోగించుకోండి

నిడదవోలు ఫిబ్రవరి 14 : బడుగు బలహీన వర్గాల పిల్లలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్ ప్రకారం ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలలో విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 12 (1) సి ప్రకారం 20 26-27 విద్యా సంవత్సరానికి 25% సీట్లు కేటాయించిందని ఈ సేవలను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకుని తమ పిల్లలను బడికి పంపించాలని నిడదవోలు మండల విద్యాధికారి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందేందుకు విద్యార్థినీ విద్యార్థుల ఆధార్ నెంబర్ ద్వారా ఏపీ వెబ్సైట్ సంబంధిత గ్రామ సచివాలయం లేదా విద్యా వనరులు కేంద్రం సంబంధిత పాఠశాలల నుండి దరఖాస్తులు సమర్పిం చవచ్చని ఆయన తెలిపారు. ఇతర వివరములు సందేహాలకు నిడదవోలు మండల విద్యాధికారి సమిశ్రగూడెం కార్యాలయాన్ని సంప్రదించవచ్చని లేదా ఉచిత కాల్ 1800425899 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఎం.ఇ.ఓ గణేష్ తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు, ఏలూరు నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు




ఏలూరు, ఫిబ్రవరి 14:- ఏలూరు నియోజకవర్గ ప్రజలకు, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, సోదర సోదరీ మణులకు, కార్మిక, కర్షక శ్రామిక వర్గాలకు, పెన్షనర్లకు, రైతు సోదరులకు, వ్యాపార వాణిజ్య ప్రతినిధులకు, అందరికీ మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. "ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. మంచి పరిపాలనను అందిస్తున్న కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ చంద్రబాబు నాయుడు గారికి, మా ప్రియతమ నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి నారా లోకేష్ గారికి, పౌర సరఫరాల మంత్రి వర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి, జనసేన, తెలుగుదేశం బిజెపి కూటమి పార్టీల నాయకులకు, నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, జన సైనికులకు, మెగా అభిమానులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు. ఈ పర్వదినం సందర్భంగా ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని ప్రార్థిస్తున్నామన్నారు. అలాగే ఏలూరులో మంచి పరిపాలనను అందిస్తున్న ఏలూరు పార్లమెంటు సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ గారికి, ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) గారికి, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు గారికి, జిల్లా కలెక్టర్ గారికి, డిప్యూటీ కలెక్టర్ గారికి, పోలీసు అధికారులకు, రెవెన్యూ అధికారులకు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు, ఏపీఎస్ పీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులు అందరికీ పేరుపేరునా మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ఏలూరు నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు.. ఆ పరమేశ్వరుడు ఆశీస్సులతో మీరు తలపెట్టే ప్రతి కార్యం విజయవంతం అవ్వాలని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని పరమేశ్వరుడిని కోరుకుంటున్నామని అన్నారు..

# హసంపర్తి ప్రత్యేక నియోజకవర్గం కావాలంటూ ప్రజల ఆకాంక్ష




**హసంపర్తి,** హసంపర్తి మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలన్న ప్రజల డిమాండ్ రోజు రోజుకు బలపడుతోంది. ప్రస్తుతం వర్ధన్నపేట నియోజకవర్గంలో భాగంగా ఉన్న హసంపర్తిని విడదీసి, ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు గట్టిగా కోరుతున్నారు.హసంపర్తి మండలం చారిత్రక, భౌగోళిక ప్రాధాన్యత కలిగి ఉండటంతో పాటు, జనాభా, అభివృద్ధి అవసరాల పరంగా కూడా ప్రత్యేక నియోజకవర్గానికి అర్హత కలిగి ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఒక సమయంలో హసంపర్తి--హనుమకొండ నియోజకవర్గంగా ఉన్న చరిత్ర కూడా ఉండటం ఈ డిమాండ్‌కు మరింత బలం చేకూరుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో ఎలకతుర్తి, కమలాపురం, హసంపర్తి మండలాలు అలాగే హనుమకొండలోని కొంత భాగాన్ని కలిపితే ఒక సంపూర్ణ నియోజకవర్గం ఏర్పాటు చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ ప్రాంతాల మధ్య రవాణా, సాంస్కృతిక, ఆర్థిక అనుసంధానం బలంగా ఉండటం వల్ల కొత్త నియోజకవర్గం ఏర్పాటు ప్రజల పాలనకు మరింత దగ్గరగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రస్తుతం వర్ధన్నపేట నియోజకవర్గం విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో, హసంపర్తి మండల ప్రజలకు తగిన ప్రాతినిధ్యం, అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో అందడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రత్యేక నియోజకవర్గం ఏర్పడితే మౌలిక వసతులు, సాగునీరు, రహదారులు, విద్య, వైద్య రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ (డీలిమిటేషన్) ప్రక్రియలో హసంపర్తి ప్రత్యేక నియోజకవర్గంగా గుర్తించాలంటూ ప్రభుత్వానికి వినతులు ఇవ్వాలని ప్రజా సంఘాలు, నాయకులు సన్నద్ధమవుతున్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, హసంపర్తి కేంద్రంగా కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంటోంది.

# చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

## కామారెడ్డిలో హంగ్‌తో అస్పష్టత

నిజామాబాద్,:టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు జనం జైకొట్టారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆర్ఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలిగారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు కాంగ్రెస్ కు దక్కేవి. బీఆర్ఎస్ 5 స్థానాలు, మజ్లిస్ ఒక చోట గెలువగా ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసిన ముగ్గురు రెబెల్స్ విజయం సాధించారు. 38 వార్డులున్న బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ 17 వార్డులు కైవసం చేసుకుంది. రెబెల్స్‌తో కొన్ని వార్డుల్లో పార్టీకి నష్టం వాటిల్లింది. మజ్లిస్ గత వైభవాన్ని చాటుతూ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 3 వార్డులకే పరిమితమైంది. బీఆర్ఎస్ ఐదు వార్డులు గెలువగా కాంగ్రెస్ రెబెల్ ఒకచోట విజయం సాధించారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్‌కుండ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ వచ్చింది. బాన్సువాడలో 19 వార్డులకుగాను 11 , ఎల్లారెడ్డి వార్డులకు 10, బిచ్‌కుందలో 12 వార్డులకు 10 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కామారెడ్డి మున్సిపాలిటీల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ చేరుకునేందుకు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆయా పార్టీలకు ఇండిపెండెంట్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు కీలకం కానున్నారు.

# సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి కమలాదేవి మృతి

## సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కూనంనేని

హైదరాబాద్,: సీపీఐ అగ్ర నాయకులు, కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లో కన్నుమూశారు. కమలాదేవి భౌతిక కాయాన్ని బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆమె పెద్ద కుమార్తె నివాసంలో ఉంచనున్నారు. సాయంత్రం 4 గంటల వరకు అక్కడే ఉంచి తరవాత సాయంత్రం 5-00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నల్లమల కమలాదేవి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. నల్లమల కమలాదేవి తన భర్త గిరిప్రసాద్‌కు అనునిత్యం వెంట నడిచి ఆయన పోరాటంలో భాగస్వాములయ్యారని అన్నారు. వారి కుటుంబసభ్యులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# తల్లిదండ్రులు పిల్లలకు ఈ ఫుడ్ అసలు పెట్టొద్దు.. స్కూల్స్ దగ్గర వాటిని నిషేధించాలి: డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి

అమరావతి :చిన్నారులు, యువత ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి అంటున్నారు ప్రముఖ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి. స్కూల్స్ దగ్గర ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను బ్యాన్ చేయాలని కోరారు. తాను ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరానని.. పిల్లలకు అసలు ఫాస్ట్‌ఫుడ్ పెట్టొద్దని కోరారు. పిల్లల గట్ హెల్త్ బావుండేలా చూడాలని.. వారికి మంచి ఆహారపు అలవాట్లు నేర్పించాలన్నారు. పిల్లల తిండి విషయంలో జాగ్రత్తలు ముఖ్యం అంటున్నారు నాగేశ్వర్ రెడ్డి.ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై ప్రముఖ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్కూల్స్, విద్యా సంస్థల దగ్గర ఉండే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఉండకూడదు అన్నారు. అసలు అక్కడ స్టాల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని.. ఉన్న వాటిని వెంటనే తొలగించాలన్నారు. విజయవాడలోని ఓ కార్యక్రమానికి హాజరైన నాగేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఫాస్ట్‌ఫుడ్‌కు చిన్నపిల్లలు, యువత దూరంగా ఉండాలని.. ముఖ్యంగా యువతలో గుండెపోట్లు పెరగడానికి ఫాస్ట్‌ఫుడ్ కారణమని చెప్పుకొచ్చారు. తాను ఈ విషయాన్ని గతంలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని.. ఫుడ్ విషయంలో కూడా జాగ్రత్తలు అవసరమన్నారు. అప్పుడే పిల్లల గట్ హెల్త్ బావుంటుందన్నారు. క్రమంగా ప్రజల్లో జీర్ణాశయ, కాలేయానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కారం, నూనె ఎక్కువగా ఉపయోగించడం వల్ల పేగుల్లో అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. వీటితో పాటుగా వంశపారంపర్యం, గట్‌లో ఉండే మైక్రోబియమ్ వంటివి కూడా కారణం అన్నారు. తాము చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రజల జీర్ణ వ్యవస్థ, గట్ ఆరోగ్యంపై పరిశోధన చేస్తున్నామని.. 80 వేల మందిపై రీసెర్చ్ చేస్తున్నట్లు తెలిపారు. మంచి, చెడ్ బాక్టీరియాలు.. కారణాలు ఏంటి.. గట్ హెల్త్ ఎలా ఉందో పరీక్షలు చేస్తామన్నారు. ఫాస్ట్‌ఫుడ్స్, అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ ఎక్కువగా తింటే పొట్టలో చెడు బ్యాక్టీరియా చేరుతుందన్నారు. ఇడ్లీ, దోశ వంటి ఫుడ్ తినడమే ఆరోగ్యానికి మంచిదన్నారు.చెడు బ్యాక్టీరియా కారణంగా ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని.. ముఖ్యంగా పిల్లల్లో ఆటిజం, మానసిక ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలు వస్తున్నాయన్నారు నాగేశ్వర్ రెడ్డి. యువతలో గుండెపోట్లు, వృద్ధుల్లో మెదడు సంబంధిత సమస్యలు కూడా తప్పడం లేదన్నారు. తల్లిదండ్రులు పిల్లల గట్ హెల్త్‌పై చిన్నప్పటి నుంచే శ్రద్ధ చూపించాలని నాగేశ్వర్ రెడ్డి సూచించారు. జీర్ణాశయ, కాలేయం అనారోగ్య సమస్యల్ని నయం చేయడానికి ఆధునిక చికిత్స, మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. అయితే ప్రజలు వీలైనంత వరకు మన సంప్రదాయ ఆహారమే తినాలని.. అప్పుడే ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి.

# ఏపీ స్కూల్ విద్యార్థులకు పూర్తిగా ఉచితం..

## ఈ నెల 17న రెడీగా ఉండండి.. తల్లిదండ్రులు అస్సలు మర్చిపోవద్దు



అమరావతి :ఏపీ ప్రభుత్వం స్కూల్ విద్యార్థులు, యువతకు ముఖ్యమైన అలర్ట్ ఇచ్చింది. ఈ నెల 17న ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పిల్లలకు నులి పురుగుల్ని నివారించడానికి ఈ టాబ్లెట్లు పంపిణీ చేస్తున్నారు. ఈ మేరకు వైద్యఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది.. టాబ్లెట్లను ఆయా జిల్లాలకు పంపించిది.ఆంధ్రప్రదేశ్‌లో స్కూల్ విద్యార్థులు, యువతకు ముఖ్యగమనిక.. కడుపులో నులి పురుగులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు కడుపులో నులి పురుగుల కారణంగా ఇబ్బందిపడుతుంటారు. కొందరు పిల్లలు రక్తహీనతకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ఈనెల 17న చిన్నారులు, యువత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఏపీ వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 'నులిపురుగులను నులిమేద్దాం' అనే నినాదంతో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నారు. ఈ టాబ్లెట్లను పూర్తిగా ఉచితంగా అందజేస్తారు.పిల్లలు, యువత బహిరంగంగా మలవిసర్జనకు వెళ్లినప్పుడు కొన్ని నట్టల గుడ్లు మట్టిలో చేరి ఉంటాయి. అవి ఆయా మార్గాలలలో జీర్ణాశయంలోకి చేరతాయి.. ఇవి కడుపులో చేరితే అనారోగ్యానికి గురవుతారు.. అప్పటి నుంచి అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాదు చెప్పులు లేకుండా మట్టిలో నడిచినా సరే శరీరం ద్వారా ఇవి మెల్లిగా జీర్ణకోశంలోకి వెళతాయి. నులి పరుగులు కడుపులో చేరగానే అనారోగ్యో సమస్యలు మొదలవుతాయి.. ముఖ్యంగా ఆకలి ఉండదు, కడుపు నొప్పి వస్తుంది, బరువు తగ్గుతారు, కడుపు ఉబ్బరంగా ఉంటుంది, ఒంటిపై దద్దర్లు వస్తాయి, రక్తహీనత, ఆయాసం, కాళ్ల వాపులు, మొహం ఉబ్బిపోవడం, న్యుమోనియా, ఆయాసం కూడా వస్తుంది.అందుకే ఈ నులి పురుగులకు చెక్ పెట్టేందుకు ఏడాదిలో రెండు సార్లు ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల టాబ్లెట్ వేసుకుంటే సరిపోతుంది. ఈ టాబ్లెట్ ఆ నులి పురుగుల్ని నిర్మూలిస్తుంది. ఈ మేరకు ఆల్బెండజోల్ టాబ్లెట్‌ను ఆయా వయసును బట్టి అందిచాల్సి ఉంటుంది.'2 నుంచి 5 ఏళ్ల వయసున్న పిల్లలు అర టాబ్లెట్ వేయాలి.. అదే 6 నుంచి 19 ఏళ్ల లోపు వారికి మొత్తం టాబ్లెట్ వేయాలి' అని డాక్టర్లు సూచిస్తున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల వారీగ టాబ్లెట్లను వైద్య ఆరోగ్యశాఖ పంపించేసింది. అన్ని జిల్లాల్లోని ఆరోగ్య కేంద్రాల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూల్స్, కాలేజీలకు టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ టాబ్లెట్ల పంపిణీ, పిల్లలకు వేసేలా ప్రతి స్కూల్‌కు ఒక ఆరోగ్యశాఖ సిబ్బందిని పర్యవేక్షణకు నియమించారు అధికారులు. అలాగే గ్రామాల్లో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటుగా స్వచ్ఛంద సేవా సంఘాల ప్రతినిధులు కూడా సాయ అందిస్తారు. తల్లిదండ్రులు ఈ నెల 17న పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేయించడం మర్చిపోవద్దు. ఈ మేరకు అన్ని జిల్లాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు వైద్యఆరోగ్యశాఖ అధికారులు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉంది ప్రభుత్వం.

# ఏపీలో పేదలకు తీపికబురు..

అమరావతి :ఏపీ ప్రభుత్వం పేదలకు మరో అద్భుతమైన అవకాశం కల్పించింది. అభ్యంతరంలేని ప్రభుత్వ భూముల్లో ఉన్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మరో ఏడాది పాటూ క్రమబద్ధీకరణకు ఛాన్స్ ఇచ్చారు. ఈ ఏడ్డది డిసెంబర్ 31 వరకు గడువు ఇచ్చారు. గతేడాది డిసెంబర్ 31తో గడువు ముగిసింది.. ఇప్పుడు మరోసారి పొడిగించారు. పేదలు ఈ మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకు తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లోని నివాస గృహాల క్రమబద్ధీకరణ పథకాన్ని మరో ఏడాది పొడిగించింది. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో పేదలు ఇళ్లు నిర్మించారు.. ఆ ఆక్రమణల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం గతంలో అవకాశం కల్పించింది. అయితే ఆ గడువు 2025 డిసెంబర్ 31తో ముగిసింది.. ఈ గడువును పొడిగించాలని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రభుత్వం ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు పొడిగించింది. ఈ మేరకు ఈ పథకాన్ని మరోసారి పొడిగిస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయుప్రసాద్ జీవో నం.115 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు.జీవో నంబర్ 30తో ఏడాది పాటూ ఇంటి స్థలాల క్రమబద్ధీకరణను అమలు చేశారు. కానీ చాలామంది పేదలకు ఈ పథకం గురించి అవగాహన లేకపోవడంతో ఇళ్లను క్రమబద్ధీకరించుకునేందుకు దరఖాస్తు చేసుకోలేదు.. కొంతమంది భయంతో చేసుకోలేదు. ఈ క్రమంలో మరో అవకాశం కల్పించాలనే డిమాండ్ వినిపించిది. రెవెన్యూశాఖ కూడా సానుకూలంగా స్పందించి మరో ఏడాది అవకాశం కల్పించింది. ఈ ఏడాది డిసెంబరు 31 వరకు ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకోవచ్చు. '2019 అక్టోబరు 15 తేదీకి ముందు నుంచి అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారు. 150 గజాలలోపు స్థలంలో నివాసం ఉంటే ఉచితం.. 150 గజాల నుంచి 450 గజాల వరకు స్థలానికి రిజిస్ట్రేషన్ విలువలో 50శాతం చెల్లించాల్సి ఉంటుంది' అంటున్నారు.'అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నవారు, తాత్కాలిక షెడ్‌లు, పూరి పాకలు వంటివి వేసుకుని నివసిస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు' అని అధికారులు తెలిపారు. అయితే చెరువు, కుంటలు, కాలువలు డిఫెన్స్ సహా ప్రభుత్వ భూముల్లో క్రమబద్ధీకరణకు అవకశం ఉండదు. కేవలం ప్రభుత్వ భూముల్లో అభ్యంతరం లేని చోట్ల నివాస యోగ్యమైన ప్రాంతాల్లోని ఇళ్లకు మాత్రమే క్రమబద్ధీకరణకు ఛాన్స్ ఉంటుంది. ఈ పథకాన్ని నిబంధనల్ని అనుసరించి అమలు చేయాలని సీసీఎల్‌ఏను రెవెన్యూశాఖ ఆదేశించింది. అర్హులైన వాళ్లు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

# మామిడి కాయల ధర అక్షరాలా రూ.1.75 లక్షలు.. కాయకు రూ.2.50 ఖర్చు చేసి అధిక లాభాలు



అమరావతి :ఏపీలో రైతులు మామిడిని వినూత్నమైన పద్ధతిలో సాగు చేస్తున్నారు. కాయలకు రక్షణగా కవర్లను కడుతున్నారు. దీంతో కాయలు భారీ ధరలు పలుకుతున్నాయి. టన్ను ధర ఏకంగా రూ.1.75 లక్షలు పలుకుతోంది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యాపారులు ఈ కాయల్ని కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో కాయకు కవర్ కట్టడానికి రెండున్నర రూపాయలు ఖర్చవుతుంది. కానీ కవర్లు కట్టడంతో కాయలు చాలా నాణ్యంగా ఉంటున్నాయి.మామిడి కాయల సీజన్ ముందే మొదలైంది.. ఏపీలోని ఆయా జిల్లాల్లో కాయలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఎన్టీఆర్ జిల్లాలో మామిడికాయలు మంచి ధర పలుకుతున్నాయి. కవర్లు కట్టి సాగు చేసిన మామిడి బంగినపల్లి కాయల టన్ను రూ.1.75 లక్షలు పలుకుతోంది. గతంతో పోలిస్తే.. టన్నుకు ఏకంగా రూ.50వేలు ఎక్కువ ధర వస్తోంది. అదే కవర్లు కట్టని వాటికి టన్నుకు రూ.80 వేల నుంచి 90 వేల వరకు ధర పలుకుతోంది. ఎన్టీఆర్ జిల్లాలో రైతులు కాయలకు కవర్లు కట్టి సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో వ్యాపారులు ఈ కాయల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం తోతాపురి మామిడి టన్నుకు రూ.1.05 లక్షలు పలుకుతోంది.. గతేడాది కంటే రూ.25వేలు ఎక్కువ రేటు పలుకుతోంది. పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర నుంచి వచ్చిన వ్యాపారులు ఈ కాయల్ని కొనుగోలు చేస్తున్నారు.ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లాలో మామడికాయల కోతలు జరుగుతున్నాయి.. మంచి దిగుబడి వస్తోంది. అక్కడ బంగినపల్లి, చిన్నరసాలు, పెద్దరసాలు, తోతాపురి, సువర్ణరేఖ రకాలు సాగు చేశారు. అంతేకాదు రైతులకు మామిడి కాయలకు కట్టే కవర్లను ప్రభుత్వం రాయితీపై అందిస్తోంది. ఒక్కో కవర్ ధర రూ.2 కాగా.. ప్రభుత్వం 50శాతం రాయితీ కల్పిస్తోంది. కూలీలు కాయలకు కవర్లు కట్టినందుకు ఒక్కో కాయకు రూ.1.50 చొప్పున చెల్లించాలి. అంటే ఒక్కో కాయకు రూ.2.50 చొప్పున ఖర్చవుతుంది.. అంటే టన్నుకు 3 వేల కాయలు అనుకుంటే.. మొత్తం రూ.7,500 ఖర్చవుతుంది. కవర్ కట్టిన మామిడికి ధర టన్నుకు రూ.60వేల నుంచి 80 వేల వరకు పలుకుతోంది. 5 టన్నుల కాయలకు రూ.3.50 లక్షలు ఎక్కువ ఆదాయం వస్తోంది. .మామిడి చెట్లకు తెగుళ్లు వచ్చిన సమయంలో మందులు పిచికారీ చేయాల్సి ఉంటుంది. అయితే కాయలపై మందుల దెబ్బకు మచ్చలు పడతాయి. అందుకే ధర కూడా తగ్గుతుంది. అందుకే కాయ పిందె దశలో ఉన్న సమయంలో కవర్ కడతారు.. అలా 50 రోజు పాటూ ఉంటుంది. అప్పుడు కాయలపై ఎలాంటి మచ్చలు పడవు.. కాయ కూడా మంచి రంగుతో నాణ్యంగా ఉంటుంది. ఈ కారణంగానే రైతులు నుంచి వ్యాపారులు ఎక్కువ ధరకు మామిడికాయల్ని కొనుగోలు చేస్తున్నారు. అలాగే కవర్లకు ప్రభుత్వం రాయితీ ఇస్తుండటంతో రైతులు కూడా కవర్లతో మామిడిని సాగు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా మాత్రమే కాదు చిత్తూరు జిల్లాలో కూడా కవర్లతో మామిడి సాగు చేస్తున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా దానిమ్మ కాయలకు కూడా కవర్లు కడుతున్నారు. దీంతో దానిమ్మ కూడా ఎక్కువ ధర పలుకుతోంది.. గతేడాదితో పోలిస్తే రైతులు లాభాలు పొందుతున్నారు.

# ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు అలర్ట్.. ఈ రూల్ గురించి తెలుసా, కచ్చితంగా తెలుసుకోండి



అమరావతి :ఏపీలో ఇంటర్ పరీక్షలకు సమయం దగ్గరపడింది. ఈ నెల 23 నుంచి పరీక్షలు ప్రారంభమై.. మార్చి 24 వరకు కొనసాగనున్నాయి. అయితే ఇంటర్ విద్యార్థులకు ఒక్క నిమిషం నిబంధనను అమలు చేస్తున్నారు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించరు. ఈ మేరకు విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచిస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల్ని ఇంటర్ బోర్డు అధికారులు అలర్ట్ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 23 నుంచి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.. మార్చి 24 వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులకు అధికారులు కీలక సూచనలు చేశారు. అరగంట ముందే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. అప్పుడు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉంటుందన్నారు.. పరీక్షలు ప్రశాంతంగా రాయొచ్చన్నారు. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులకు అనుమతి ఉండదని.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచించారు.పరీక్షల సమయంలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష కేంద్రాలను అధికారులు పరిశీలించారు.. ఏవైనా లోటుపాట్లు ఉంటే కాలేజీ యాజమాన్యాలకు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా.. చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాదు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. అలాగే ఎగ్జామ్ సెంటర్ల దగ్గర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల కోసం తాగునీటి వసతి, వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంటారు.ఇంటర్ పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఎగ్జామ్ సెంటర్లలో నిఘా కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు అధికారులు. ఈ సీసీ కెమెరాలను ఇంటర్ బోర్డు కమిషనర్ కార్యాలయానికి కనెక్ట్ చేశారు. ఇంటర్ పరీక్షల్ని కమిషనర్ అక్కడి నుంచి నేరుగా పర్యవేక్షించనున్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవకతవకలు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు అధికారులు. అంతేకాదు ఇంటర్ విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వాల్సిందేనని.. ఫీజులకు, హాల్ టికెట్లకు లింక్ పెట్టొద్దన్నారు.. ఫీజులు కట్టకపోయినా ముందు హాల్‌టికెట్ ఇవ్వాలన్నారు. ఈ విషయంలో విద్యార్థుల్ని ఇబ్బంది పెట్టొద్దని.. ఒకవేళ ఎవరైనా ఇబ్బందిపెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొత్తం మీద ఇంటర్ పరీక్షల కోసం అధికారులు సిద్ధమయ్యారు.

# జులై ఛార్టర్‌కు జై కొట్టిన 70 శాతం బంగ్లా ప్రజలు.. ఇంతకీ ఏంటీ ఛార్టర్?



అమరావతి :దాదాపు ఏడాదిన్నర నుంచి కొనసాగిన అనిశ్చితికి ముగింపు పలికేలా బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. తారిక్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్పీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత మళ్లీ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతోంది. అంతేకాదు, 35 ఏళ్ల తర్వాత ఆ దేశానికి ఓ పురుషుడు పగ్గాలు చేపట్టనున్నాడు. అలాగే, ఎన్నికలతో పాటు జులై ఛార్టర్‌పై కూడా రెఫరెండం నిర్వహించింది ఎన్నికల కమిషన్.బంగ్లాదేశ్ సాధారణ ఎన్నికల్లో తారిక్ రెహమాన్ నాయకత్వంలోని బీఎన్పీ భారీ విజయాన్ని సాధించి, దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ అధికారం చేపట్టబోతుంది. చివరిసారిగా ఆ పార్టీ 2001 పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందింది. అలాగే, 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు ఓ పురుషుడు ప్రధాని కాబోతున్నారు. ఇక, ఎన్నికలతో పాటు జులై నేషనల్ ఛార్టర్‌పై కూడా ఆ దేశ ఎన్నికల కమిషన్ రెఫరెండం నిర్వహించింది. ఈ రెఫరెండానికి అనుకూలంగా దాదాపు 70 శాతం మంది ఓటేసినట్టు బంగ్లాదేశ్ ఎన్నికల కమిషన్ సీనియర్ కార్యదర్శి అఖ్తర్ అక్తర్ వెల్లడించారు. మొత్తం 4,80,74,429 మంది అనుకూలంగా.. 2,25,65,627 మంది వ్యతిరేకంగా ఓటు వేసినట్టు తెలిపారు. అయితే, బంగ్లాదేశ్‌లో సంస్కరణల ఛార్టర్ రూపొందించడం ఇది మూడోసారి కావడం గమనార్హం..

ఏంటీ జులై ఛార్టర్ ?

దేశ పాలనను సమూలంగా మార్చే లక్ష్యంతో జులై నేషనల్ చార్టర్ 2025 ఆమోదం కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. జులై చార్టర్ ప్రభుత్వ పునర్నిర్మాణానికి సంబంధించిన మొత్తం 84 సంస్కరణ అంశాలను వివరిస్తుంది. జులై 2024లో విద్యార్థుల తిరుగుబాటుతో అప్పటి ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవిలో నుంచి దిగిపోయిన తర్వాత ఈ ఛార్టర్‌ను రూపొందించారు. 270 పని దినాలలోపు ఈ సంస్కరణలను అమలు చేయాలని రాజ్యాంగ సంస్కరణల మండలి భావిస్తుంది.

చార్టర్ ప్రతిపాదనలు ఏంటి?

కీలక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రాథమికంగా పునర్నిర్మించి, నియంతృత్వ పాలన పునరావృతం కాకుండా, అధికారం కేంద్రీకృతం కాకుండా నిరోధించడమే చార్టర్ ప్రధాన లక్ష్యం. ఇందులోని 84 సంస్కరణల్లో 47కి రాజ్యాంగ సవరణలు అవసరం, మిగతా 37 చట్టాలు లేదా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా అమలు చేస్తారు.

కాలపరిమితి పరిమితులు: దీర్ఘకాలం కొనసాగే నిరంకుశ పాలనను నిరోధించడానికి ప్రధాన మంత్రులకు నిర్ణీత కాలపరిమితి అమలుచేయడం.

ద్విసభ్య పార్లమెంట్: శాసనసభ అధికారాన్ని సమతుల్యం చేసే లక్ష్యంతో పార్టీల జాతీయ ఓటు షేరింగ్ ఆధారంగా సీట్లను కేటాయించి కొత్తగా 100 సీట్లతో ఎగువ సభను ఏర్పాటుచేయడం.

కార్యనిర్వాహక అధికారాల్లో కోత: ప్రధాని కార్యాలయంలో అధికార కేంద్రీకరణను తగ్గించడానికి అధ్యక్షుడి పాత్రను బలోపేతం చేయడం.

న్యాయ, సంస్థాగత స్వాతంత్ర్యం: న్యాయవ్యవస్థ, ఇతర కీలక ప్రభుత్వ సంస్థల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించడం.

ప్రతిపక్షాల పాత్ర: ప్రతిపక్ష నాయకులను కీలక పార్లమెంటరీ స్థాయీ సంఘాలకు అధ్యక్షులుగా నియమించడం, డిప్యూటీ స్పీకర్‌గా నియమాకం.

'జులై ఫైటర్స్‌కు' రక్షణ: 'జూలై ఫైటర్స్' అంటే హసీనా పాలకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో పాల్గొన్న యువతకు రక్షణ కల్పించాలని ప్రతిపాదించారు.

మహిళల ప్రాతినిధ్యం: పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు కృషిచేయడం.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM

# ఆ భూములు..ఇళ్లు మీవే, ప్రభుత్వం బంపరాఫర్ - ఇలా చేయండి..!



అమరావతి :ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఒక సారి ఇచ్చిన అవకాశం మరి కొంత కాలం పొడిగించాలని నిర్ణయించింది. అందులో భాగంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో పేదలు నిర్మించుకున్న ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. గతంలో ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగియటంతో.. ఇప్పుడు మరోసారి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ స్కీమ్‌ను మరోసారి అమల్లోకి తీసుకొస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.స్థలాల క్రమబద్ధీకరణ కోసం ఏపీ ప్రభుత్వం ఏడాది పాటు అవకాశం కల్పించింది. అయితే, అనేక మంది ఆ సమయంలో ఈ అవకాశం సద్వినియోగం చేసుకోలేకపోయారు. స్కీమ్‌పై సరైన అవగాహన లేకపోవడం, ఇంకా ఇతర భయాలతో దరఖాస్తు ప్రక్రియకు దూరంగా ఉన్నారు. దీంతో ఈ ఏడాది మరోసారి దరఖాస్తులకు అవకాశం కల్పించాలని పార్టీ నేతల నుంచి వచ్చిన వినతుల మేరకు ప్రభుత్వం మరోసారి నిర్ణయం అమల్లోకి తెచ్చింది. ఈ ఏడాది డిసెంబరు 31 వరకు ఇంటి స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు స్వీకరించాలని ఉత్తర్వులు జారీ చేసింది.అంటే, అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నవారు, ఇంకా పూరిపాకలు, తాత్కాలిక షెడ్‌లు వేసుకుని నివసిస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చెరువులు, కుంటలు, కాలువ, చెరువు పోరంబోకు, డిఫెన్స్, ఇతర కీలకమైన ప్రభుత్వ ప్రయోజనాలతో ముడిపడిన భూముల్లో క్రమబద్ధీకరణకు అవకాశం ఉండదు. నివాస యోగ్యమైన ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో అభ్యంతరం లేని పక్షంలోనే క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తారు.అందులో భాగంగా ఈ మేరకు అమల్లో ఉన్న నిబంధనల మేరకు ఈ పథకం అమలుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ ఆదేశించింది. తాజాగా భూముల క్రమబద్ధీకరణలో విశాఖ జిల్లా గాజువాకకు మరో స్కీమ్‌ను ప్రభుత్వం పునరుద్ధరించింది. గాజువాక గ్రామ పరిధిలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇంటి నిర్మాణం చేసుకుంటే వెయ్యి చదరపు గజాల వర కు క్రమబద్ధీకరణకు అనుమతించాలని నిర్ణయించారు.క్రమబద్ధీకరణ దరఖాస్తులను ఈ ఏడాది జూన్ 30 వరకు స్వీకరించాలని తాజా గడువును నిర్దేశించింది. జీవో నం. 45 ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ ఉంటుందని తెలిపింది. ప్రభుత్వం జారీ చేసిన తాజా మార్గదర్శకాల మేరకు పేదలకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ పథకం గురించి అవగాహన పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# వారసత్వ బంగారు కిరీటం వచ్చేసింది!



హైదరాబాద్:ఆధ్యాత్మిక నిలయం, కాలజ్ఞాన ప్రసాది శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం పీఠాధిపతి నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. బ్రహ్మంగారి మఠం 12వ తరం పీఠాధిపతిగా దివంగత పీఠాధిపతి ప్రథమ కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి నియామకం ఖరారైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫిబ్రవరి 26వ తేదీన ఆయన పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించి, ప్రమాణ స్వీకారం చేయనున్నారు.పట్టాభిషేకానికి ముందుగా నిర్వహించే కీలక ప్రక్రియలో భాగంగా, నేడు మఠం నివేదన మందిరంలో దేవాదాయ శాఖ అధికారులు వారసత్వంగా వస్తున్న విలువైన వస్తువులను నూతన పీఠాధిపతికి అప్పగించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి శంకర్ బాలాజీ, పంచాయతీ, పోలీస్ అధికారుల సమక్షంలో స్వర్ణ కిరీటం, స్వర్ణ రుద్రాక్ష మాల, స్వర్ణ కంకణాలు, వెండి వస్తువులను శ్రీ వెంకటాద్రి స్వామికి అందజేశారు.ఈ సందర్భంగా మఠం మేనేజర్ ఈశ్వర చారి మాట్లాడుతూ.. నూతన పీఠాధిపతికి ముందు తరం పీఠాధిపతులు వాడిన వస్తువులను అప్పగించడం ఒక పవిత్రమైన వారసత్వంగా వస్తోందని తెలిపారు. పట్టాభిషేకం రోజున నూతన మఠాధిపతి ఈ బంగారు ఆభరణాలను ధరించి మఠం బాధ్యతలు చేపడతారని ఆలయ అధికారులు వివరించారు.పీఠాధిపతిగా బాధ్యతలు చేపట్టే వ్యక్తి సంప్రదాయం ప్రకారం మహా నివేదన మందిరంలో నివాసం ఉండాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న దివంగత పీఠాధిపతి రెండవ భార్య మారుతి మహాలక్ష్మి ఆ మందిరాన్ని ఖాళీ చేసి అప్పగించాలని దేవాదాయ శాఖ అధికారులు సూచించారు.కుటుంబపరమైన సమస్యలు లేకుండా, సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఎండోమెంట్ అధికారులు సూచించారు. దీనిపై స్పందించిన అధికారులు, కొంత సమయం ఇచ్చి మందిరాన్ని ఖాళీ చేయాలని కోరారు. త్వరలోనే శ్రీ వెంకటాద్రి స్వామి ఆ మందిరంలోకి ప్రవేశించి పీఠాధిపతిగా తన ధర్మ బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

# విప్రో టెక్కీలకు బంపర్ ఆఫర్: మార్చి 1 నుండి..




అమరావతి :దేశీయ టెక్ దిగ్గజం.. విప్రో బంపర్ ఆఫర్ ఇచ్చింది. తమ ఉద్యోగుల జీతాల పెంపుదలను మార్చి 1 నుండి అమలు చేయనుంది. సెప్టెంబర్ 2024లో చివరిసారిగా ఇంక్రిమెంట్లు ఇచ్చిన తర్వాత మళ్లీ అప్రైజల్స్ ప్రకటించడం ఇదే తొలిసారి. దాదాపుగా ఏడాదికి పైగా వాయిదా పడుతూ వచ్చిన ఈ నిర్ణయం ఇప్పుడు అమలులోకి వస్తోంది. పెరిగిన జీతాల శాతం ఎంత అనే దానిపై విప్రో యాజమాన్యం ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితుల్లో నెలకొన్న మందగమనం, భౌగోళిక రాజకీయ అనిశ్చితి, క్లయింట్లు టెక్నికల్ బడ్జెట్‌ను కుదించడం వంటి కారణాలతో గతంలో బేస్ పే సవరణలను నిలిపివేసింది విప్రో. వేతన పెంపుదల విషయంలో యాజమాన్యం ఇంకా తర్జనభర్జన పడుతోందని, దావోస్‌లోని ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశం తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించారు విప్రో చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్. అప్రైజల్స్ ఉంటాయని, ఎప్పుడనే విషయంపై ఇంకా తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉందని అన్నారు.దీనికి వాస్తవ రూపాన్ని ఇచ్చింది విప్రో మేనేజ్మెంట్. మార్చి 1 నుండి జీతాలు పెంచనున్నట్లు తెలిపింది. ఈ వేతన పెంపుదల ఇతర పోటీ కంపెనీల విధానాలతో పోలిస్తే భిన్నంగా ఉంటోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ంజూ) తన వేతన పెంపుదల సైకిల్ ను ఏప్రిల్ నుండి సెప్టెంబర్‌కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ నుండి రెండు నుండి ఎనిమిది వాతం వరకు పెంపుదలను అమలు చేసింది. ఇన్ఫోసిస్ దశలవారీగా ఇంక్రిమెంట్లను విడుదల చేసింది. అయిదు నుండి ఎనిమిది శాతం వరకు పెరుగుదల లభించింది.కాగ్నిజెంట్ కూడా మొదట జీతాల పెంపుదలను వాయిదా వేసింది గానీ.. సంవత్సరంలోపే వాటిని తిరిగి ప్రారంభించింది. ఇక తాజాగా విప్రో కూడా అదే బాట పట్టింది. డిసెంబర్ త్రైమాసికంలో విప్రో ఆదాయం 5.5 శాతం పెరిగి 23,555 కోట్ల రూపాయలకు చేరుకుంది. నికర లాభాలు ఏడు శాతం తగ్గాయి. 3,145 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి.బేస్ శాలరీ పెంపుదల వాయిదా పడినప్పటికీ, విప్రో వేరియబుల్ పరిహారాన్ని చెల్లించడం కొనసాగించింది. డిసెంబర్ 31 ముగిసిన త్రైమాసికానికి సంబంధించి నూరుశాతం త్రైమాసిక వేరియబుల్ పే అవుట్‌ను ఫిబ్రవరి జీతాలతో కలిపి పంపిణీ చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. అంతకు ముందు రెండు త్రైమాసికాల్లో 90 శాతానికి పైగా చెల్లింపులు జరిగాయి. మార్కెట్ పరిస్థితులు మెరుగుపడే వరకు ఎంట్రీ లెవల్స్, ఫ్రెషర్స్ కు పరిమితంగా ఉండొచ్చు.

# కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠం కోసం రసవత్తర రాజకీయం!



హైదరాబాద్: కరీంనగర్లో రసవత్తర రాజకీయం కొనసాగుతుంది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పైన బిజెపి జెండా ఎగరవేసిన వేళ తాజాగా ఆసక్తికర క్యాంపు రాజకీయాలు కొనసాగుతున్నాయి. కరీంనగర్లో మేయర్ పదవి కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కు అయ్యాయని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిజెపిని ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని, అన్ని పార్టీలు కలిసి ఇండిపెండెంట్ కార్పొరేటర్ కు మేయర్ పదవిని ఆఫర్ చేసినట్టుగా ఆయన ఆరోపిస్తున్నారు.సదరు కార్పొరేటర్ తో నిన్న రాత్రి కాంగ్రెస్ నేతలు భేటీ అయ్యారని, బీఆర్ఎస్ నేతలు సైతం సదరు కార్పొరేటర్ తో రహస్య మంతనాలు జరిపారని బండి సంజయ్ చెబుతున్నారు. ఇండిపెండెంట్లు, ఏ ఐ ఎఫ్ బి తో, బిజెపి కార్పొరేటర్లకు ఆఫర్లు ఇవ్వాలని సంకేతాలు ఇచ్చారని కూడా ఆయన ఆరోపిస్తున్నారు.బిజెపి కార్పొరేటర్లకు ఫోన్ చేసి సదరు కార్పొరేటర్ తన సన్నిహితుల ద్వారా సంప్రదింపులు జరుపుతున్నట్టుగా తెలిపారు.తనను మేయర్ గా బలపరిస్తే ఆర్థిక సహాయం చేస్తానంటూ ఆఫర్ చేస్తున్నారని, ఈ కుట్రలను ఎండగడతామని బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 66 డివిజన్లు ఉండగా, 30 డివిజన్లలో బిజెపి విజయకేతనం ఎగురవేసింది. మరో ఇద్దరు ఇండిపెండెంట్లు బిజెపికి నిన్ననే మద్దతు ప్రకటించారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా బండి సంజయ్ ఓటుతో కలిపి బిజెపి బలం 33 కి చేరింది.అక్కడ టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య ఎక్స్ అఫీషియో సభ్యుడిగా నమోదు చేసుకున్నప్పటికీ, స్థానికంగా ఓటు లేకపోవడం వల్ల ఆయన మేయర్ ఎంపికకు ఓటు వేసే అర్హతను పొందలేదు. ఇక ప్రత్యర్థి పార్టీల విషయానికి వస్తే కాంగ్రెస్ 14 స్థానాలను గెలుచుకోగా, బి ఆర్ ఎస్ 9 స్థానాలను, ఎంఐఎం మూడు స్థానాలను, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాలను, ఇండిపెండెంట్లు ఆరు స్థానాలను గెలుచుకున్నారు.ఈ మొత్తం బలం 34 కాగా, వీరంతా మూకుమ్మడిగా కలిస్తే బిజెపికి చెక్ పెట్టే అవకాశం లేకపోలేదు. అయితే కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసే అవకాశం లేకపోవడంతో బిజెపికి ఎటువంటి ప్రమాదం లేదు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. బండి సంజయ్ ని టార్గెట్ గా పెట్టుకున్న కరీంనగర్ ప్రత్యర్థి పార్టీల ముఖ్య నేతలు మేయర్ ఎంపిక విషయంలో ఏం చేయబోతున్నారు అన్నది మాత్రం ఆసక్తికరంగా మారింది.

# 'నాకు మంత్రి పదవి ఇవ్వకపోతే డైరెక్టుగా సీఎం అవుతా..' రేవంత్‌కు ఎమ్మెల్యే హెచ్చరిక



హైదరాబాద్:మంత్రి పదవిపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి ఇవ్వాలని అన్నారు. లేదంటే తాను డైరెక్టుగా సీఎం అవుతానంటూ.. కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్ రెడ్డిలను పరోక్షంగా హెచ్చరించారు. తనకు ఆ సత్తా ఉందని.. పదవి ముఖ్యం కాదంటూనే మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ అదిష్ఠానాన్ని కోరుతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత కొంత కాలంగా మంత్రి పదవి కోసం పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. గత మంత్రివర్గ విస్తరణ సమయంలోనే ఆయనకు పదవి దక్కుతుందని భావించినా.. ఛాన్స్ మాత్రం రాలేదు. వివేక్, వాకిటి, అడ్లూరి, అజారుద్దీన్‌లకు విస్తరణలో అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం మంత్రి వర్గంలో రెండు ఖాళీలు ఉన్నాయి. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ పార్టీలో ఉన్న ఆయన.. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ సమయంలో తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారని.. ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని కోరుతున్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా తన మంత్రి పదవి ప్రస్తావన తీసుకొస్తున్నారు.తాజాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే నెక్స్ట్ టార్గెట్ సీఎం పదవే అని.. డైరెక్టుగా ముఖ్యమంత్రిని అవుతానంటూ సంచలన కామెంట్స్ చేశారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు విడుదల కాగా.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. మట్టుత్తం 20 వార్డులకు 13 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపాలిటీని దక్కించుకున్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో పాటు పాల్గొన్న కోమటిరెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.రాబోయే రోజుల్లో మునుగోడు ప్రజల ఆశీర్వాదంతో తనకు మంత్రి పదవి వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ మంత్రి పదవి రాకపోతే డైరెక్టుగా సీఎం అవుదాం అంటూ వ్యాఖ్యనించారు. ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి పదవి ఇవ్వాలని పరోక్షంగా సీఎం రేవంత్‌ను హెచ్చరించారు. తాను ఇంకా వేచి చూస్తానని.. పదవి గురించి తన బాధ కాదని అన్నారు. అభివృద్ధే తన లక్ష్యమని.. తనను మంత్రిని చేయకపోతే సీఎం కావటమే తన టార్గెట్ అని కుండబద్దలు కొట్టి చెప్పారు. ఇక మాట్లాడేది ఉండదని అన్నారు. 'మీరు మునుగోడును చూసుకోండి.. నేను తెలంగాణను చూసుకుంటా' అని ప్రజల్ని ఉద్దేశించి వ్యాఖ్యనించారు. సమయం వచ్చినప్పుడు జెండా ఎగురవేద్దామని అన్నారు. కాగా, కోమటిరెడ్డి కామెంట్స్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో హాట్ టాఫిక్‌గా మారాయి. అయితే ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు రాజగోపాల్ రెడ్డి అన్న వెంకట్ రెడ్డి సైతం కొనసాగుతున్నారు. దీంతో రాజగోపాల్ రెడ్డికి పదవి దక్కటం లేదనే వాదన వినిపిస్తోంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

# నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు ఖర్చు.. ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్ అభ్యర్థి



హైదరాబాద్: నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు ఖర్చు. అయినా ఓటరు దేవుళ్లు కనికరించలేదు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి శమంత ఓటమి పాలయ్యారు. 19వ డివిజన్ నుంచి పోటీ చేసిన ఆమె బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. కాగా, నామినేషన్ వేసేందుకు నో డ్యూ సర్టిఫికేట్ అవసరం ఉండటంతో పాత పన్ను బకాయిలు రూ.8 కోట్లు చెల్లించి ఆమె వార్తల్లో నిలిచారు.తెలంగాణ మున్సిపల్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. అన్ని పార్టీలు ఆ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోగా.. అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచింది. కొందరు అభ్యర్థులు లక్షలు, కోట్లు ఖర్చు పెట్టినా.. విజయం సాధించలేకపోయారు. నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు వెచ్చించిన నిజామాబాద్ కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి కాటిపల్లి శమంతకు స్థానిక ఓటర్లు షాకిచ్చారు. 19వ డివిజన్ నుంచి బరిలోకి దిగిన ఆమె.. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. నామినేషన్ సమయంలో ఆమె మున్సిపాలిటీకి పన్ను బకాయి ఉండటంతో రూ. 8 కోట్లు పన్ను చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. ఆ తర్వాత ముందుగానే మేయర్ అభ్యర్థిగా ప్రకటించటంతో గెలుపు కోసం ఏమాత్రం వెనకాడలేదని సమాచారం. డివిజన్‌లోనూ ఓటుకు డబ్బులిచ్చినా ఓటర్లు కనికరం చూపలేదు. మట్టుత్తంగా ఆమె 20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది.కాగా, నిజామాబాద్ కార్పొరేషన్‌లో మట్టుత్తం 60 డివిజన్లు ఉండగా.. బీజేపీ 28 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ ఒక్క చోట మాత్రమే విజయం సాధించాయి. ఏ పార్టీకి ఇక్కడ స్పష్టమైన ఆధిక్యత లభించలేదు. మేయర్ పీఠం దక్కాలంటే 31 స్థానాలు రావాలి. ఎంఐఎంతో కలిపి తమకు 31 స్థానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓట్లతో తామే ఇందూరు మేయర్ స్థానాన్ని దక్కించుకుంటామని బీజేపీ నేతలు అంటున్నారు. ఈ నెల 16న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.ఇక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో 66 చోట్ల స్పష్టమైన ఆధిక్యాన్ని ఆ పార్టీ సాధించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. బీజేపీ ఒక్క మున్సిపాలిటీలోనూ సగానికంటే ఎక్కువ వార్డులు గెలుచుకోలేకపోయింది. వార్డుల పరంగా చూస్తే మొత్తం 2,581 వార్డుల్లో కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 716, బీజేపీ 261, ఎంఐఎం, లెఫ్ట్ పార్టీలు, ఇతరులు కలిపి 257 చోట్ల విజయం సాధించారు. మట్టుత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లలో 3 కాంగ్రెస్ దక్కించుకోగా.. ఒకటి బీజేపీ, మరో మూడు చోట్ల హంగ్ ఏర్పడింది. హంగ్ ఉన్న చోట్ల కూడా కాంగ్రెస్ పార్టీకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్.. పలు మార్గాల్లో స్పెషల్ ట్రైన్లు, వివరాలివే..!




హైదరాబాద్: హోలీ పండగ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే ట్రైన్ ప్రయాణికులకు తీపి కబురు చెప్పింది. పలు స్పెషల్ ట్రైన్ల సేవలను పొడగిస్తూ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుంచి ఈ స్పెషల్ ట్రైన్లు పరుగులు పెట్టనున్నాయి. హైదరాబాద్ నుంచి కొల్లాం, మదురై, కన్యా కుమారి ప్రాంతాలకు ఈ ట్రైన్లు అందుబాటులో ఉంటాయి.దేశంలో హోలీ పండగ కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు హోలీ పండకు సొంతూళ్లకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. హోలీ పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు మార్గాల్లో నడుస్తున్న స్పెషల్ ట్రైన్ల సేవలను పొడిగిస్తున్నట్లు శుక్రవారం (ఫిబ్రవరి 13) వెల్లడించింది. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

ముఖ్యంగా కాచిగూడ- మధురై, కొల్లం- హైదరాబాద్, హైదరాబాద్- కన్యాకుమారి, మదురై- కాచిగూడ, హైదరాబాద్- కొల్లం, కన్యాకుమారి- హైదరాబాద్ మార్గాల్లో స్పెషల్ ట్రైన్ల నిర్ణీత కాలపరిమితిని పెంచారు. హోలీ పండుగ నేపథ్యంలో ట్రైన్ ప్రయాణికులు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుని, ఇబ్బందుల్లేని ప్రయాణాన్ని సాఫీగా, ప్రణాళికబద్ధంగా చేపట్టాలని సౌత్ సెంట్రల్ రైల్వే సూచించింది.

పొడిగించిన ప్రత్యేక రైళ్ల వివరాలు..

కాచిగూడ – మదురై (ట్రైన్ నంబర్ 07191) : మార్చి 2 నుంచి మార్చి 23 వరకు ప్రతి సోమవారం ఈ ట్రైన్ నడుసుంది. మొత్తం 4 సర్వీసులు)

మదురై – కాచిగూడ (ట్రైన్ నంబర్ 07192 ) : మార్చి 4 నుంచి మార్చి 25 వరకు ప్రతి బుధవారం 4 సర్వీసులు నడుస్తుంది.

హైదరాబాద్– కొల్లం (ట్రైన్ నంబర్ 07193 ) :ఫిబ్రవరి 28 నుంచి మార్చి 28 వరకు ప్రతి శనివారం 5 సర్వీసులు అందుబాటులో ఉంటుంది.

కొల్లం – హైదరాబాద్ ( ట్రైన్ నంబర్ 07194 ) : మార్చి 2 నుంచి మార్చి 30 వరకు ప్రతి సోమవారం 5 సర్వీసులు అందుబాటులో ఉంటుంది.

హైదరాబాద్ – కన్యాకుమారి (ట్రైన్ నంబర్ 07230 ) : మార్చి 4 నుంచి మార్చి 25 వరకు ప్రతి బుధవారం 4 సర్వీసులు అందుబాటులో ఉంటుంది.

కన్యాకుమారి – హైదరాబాద్ (ట్రైన్ నంబర్ 07229 ) : మార్చి 6 నుంచి మార్చి 27 వరకు ప్రతి శుక్రవారం 4 సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

# పోలీస్ వేషం చూసి మోసపోకు.. అది నమ్మి మునిగిపోకు: సీపీ సజ్జనార్



హైదరాబాద్: సైబర్ నేరగాళ్లు 'డిజిటల్ అరెస్ట్' పేరుతో ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో తెలియజేసే వీడియోను హైదరాబాద్ సీపీ సజ్జనార్ షేర్ చేశారు. నకిలీ పోలీసు అధికారులుగా నటిస్తూ.. వీడియో కాల్స్ ద్వారా అమాయక ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేయడం ఈ స్కామర్ల అసలు నైజమని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భారతీయ చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదని.. ఇది కేవలం నేరగాళు సృష్టించిన భయం మాత్రమేనని అన్నారు.ఇటీవల కాలంలో సైబర్ మోసాలు ఎక్కువయ్యాయి. చాలా మంది ఈజీ మనీ కోసం సైబర్ నేరాల బాట పడుతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించేందుకు అమాయకులను టార్గెట్ చేసి అందిన కాడికి దోచుకుంటున్నారు. సైబర్ నేరాల్లోనూ రోజుకో కొత్త తరహా నేరాలు వెలుగులోకి వస్తున్నాయి. అందులోనూ ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు డిజిటల్ అరెస్ట్. మేం సీబీఐ, ఈడీ, ఇన్ కం ట్యాక్స్ నుంచి కాల్ చేస్తున్నామని అమాయకలకు వీడియో కాల్స్ చేస్తున్నారు. మీ పేరుతో డ్రగ్స్ పార్శిల్ వచ్చిందని.. కేసు నుంచి తప్పించాలంటే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆందోళనకు గరవుతున్న చాలా మంది అడిగిన వెంటనే డబ్బులు పంపుతున్నారు. చాలా మంది చదువుకున్న వారు డిజిటల్ అరెస్టు కారణంగా కోట్లు నష్టపోయారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఓ వీడియో షేర్ చేశారు. ఓ వ్యక్తి డిజిటల్ అరెస్ట్ అంటే ఏంటి..? మనల్ని సైబర్ కేటుగాళ్లు ఎలా మోసం చేస్తున్నారు.. ఎలా అప్రమత్తంగా ఉండాలనే అంశాలను వివరించారు. ఆ వీడియోను సజ్జనార్ ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పోలీస్ వేషం చూసి మోసపోవద్దని.. వీడియో కాల్ నమ్మి మునిగిపోకూడదని హెచ్చరించారు. అసలు డిజిటల్ అరెస్టులు అనేవి ఉండవని చెప్పారు.'డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల గురించి ఈ వీడియోలో చాలా చక్కగా వివరించారు. నకిలీ పోలీసులుగా మారి.. వీడియో కాల్స్ ద్వారా ప్రజలను ఎలా భయపెడుతున్నారో పూసగుచ్చినట్లు చెప్పారు. దయచేసి గమనించండి... పోలీసులు ఎప్పుడూ వాట్సాప్ లేదా వీడియో కాల్స్ ద్వారా విచారణ జరపరు, డబ్బులు అడగరు. అసలు డిజిటల్ అరెస్ట్ అనే పదమే చట్టంలో లేదు. ఇలాంటి కాల్స్ వస్తే ఆందోళన చెందకండి. హైదరాబాద్ పోలీసులు చేపట్టిన 'జాగృత్ హైదరాబాద్ – సురక్షిత్ హైదరాబాద్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఈ వీడియోను షేర్ చేసి, మీ వారికి కూడా అవగాహన కల్పించండి.' అని సజ్జనార్ వెల్లడించారు.

# ఏపీలో ఆ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. జీతాలు పెంపు.. ఒక్కొక్కరికి నెలకు రూ.5వేలు పెరిగింది




అమరావతి :ఏపీ ప్రభుత్వం 108 అంబులెన్స్ ఉద్యోగులకు జీతాలు పెంచారు. అంతేకాదు ఉద్యోగులకు ఆటోమేటిక్ అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. జీతాలుపెంచడంతో ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులతో వాహనాల దగ్గర ధన్యవాదాలు తెలిపారు. ఆటోమేటిక్ అప్‌గ్రేడేషన్ ఐదేళ్లు, పదేళ్లు సర్వీసు ఉన్న ఉద్యోగులకు అవకాశం కల్పించారు.. వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో 108 అంబులెన్స్ ఉద్యోగులకు తీపికబురు చెప్పారు. ప్రస్తుతం వారికి ఇస్తున్న జీతానికి అదనంగా నెలకు రూ.2వేలు పెంచారు.. అలాగే ఐదేళ్లు, పదేళ్లు సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ అప్‌గ్రేడేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో తమకు మరింత ఆర్థిక వెసులుబాటు కల్పించిందని 108 ఉద్యోగులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా థాంక్యూ సీఎం సార్ అంటూ 108 అంబులెన్సుల్లో పనిచేస్తున్న ఈఎంటీలు, పైలట్‌లు వాహనాల దగ్గర ప్లకార్డులు పట్టుకుని ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఈ ఉత్సాహంతో మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు.అయితే 108 ఉద్యోగులతో పాటుగా 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ ఉద్యోగులు, సిబ్బందికి అదనంగా జీతాలు అందిస్తున్నారు. వీరిలో ఐదేళ్లు సర్వీసు పూర్తిచేసిన ఉద్యోగులకు రూ.5వేలు చొప్పున.. కొత్తగా ఉద్యోగాల్లో చేరి ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి రూ.2వేలు చొప్పున జీతం పెంచింది. గతంలో పైలట్‌కు రూ.18వేలు జీతం ఇవ్వగా.. ఇప్పుడు రూ.23వేలకు పెరిగింది. గతంలో ఈఎంటీకి రూ.20వేలు ఉండగా.. ఇప్పుడు రూ.25వేలకు పెరిగింది. కొందరు పైలట్‌లకు రూ.20 వేలకు.. మరికొంతమంది ఈఎంటీకి రూ.23వేలకు జీతాలు పెరిగాయి. ఈ నెల నుంచి పెంచిన జీతాలు బ్యాంక్ అకౌంట్‌లలో జమ అయ్యాయి. అలాగే శ్లాబ్ అప్‌గ్రేషన్ చేయడంతో వారంతా ఆనందంలో ఉన్నారు. గతంలో ఒక్కో ఉద్యోగికి రెండు నెలల వేతనం, ఇంక్రిమెంట్లు, సెలవులు పెండింగ్ ఉన్నాయి. ఒక్కొక్కరికి రూ.60వేల నుంచి రూ.90వేలు బకాయి ఉంది.అయితే ఆయా జిల్లాల్లో రూ.4 వేల చొప్పున, జూనియర్ సిబ్బందికి అదనంగా మరో రూ.5 వేల వరకు జీతాలు పెరిగాయని చెబుతున్నారు. వేతనాలు పెంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆర్థిక పెంపుదల నిర్ణయాలపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల నుంచి స్లాబ్ అప్డేషన్ చేసిన వేతనాలు అందించడంతో ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆపదలో ఉన్నవారికి విధి నిర్వహణలో మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

# ఉదయం నిద్రలేవగానే జగన్ ఫోటోకు దండం పెట్టుకుంటా.. జనసేనలోకి వెళ్లిన ఎమ్మెల్సీ కామెంట్స్

అమరావతి :ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య సరదా సంభాషణలు కొనసాగుతున్నాయి. మూడు రోజులుగా నేతల మధ్య ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి. తాజాగా ఏపీ అసెంబ్లీ లాబీల్లో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, వైటఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీల మధ్య సరదా సంభాషణ జరిగింది. తాను రోజూ జగన్ ఫోటోకు దండం పెట్టుకుంటానంటూ వెంకటరమణ చెప్పుకొచ్చారు. తనకు టీడీపీ టికెట్ ఇచ్చి ఉంటే మంత్రిని కూడా అయ్యేవాడిని అన్నారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. అయితే మూడో రోజు అసెంబ్లీ లాబీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య సరదా సంభాషణలు జరుగుతున్నాయి. తాజాగా అసెంబ్లీ లాబీల్లో వైఎస్సార్‌సీపీని వీడి జనసేన పార్టీలో చేరిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో కొద్దిసేపు సరదాగా మాట్లాడారు. తాను ఉదయం నిద్రలేవగానే జగన్ ఫోటోకు దండం పెట్టుకుంటానని.. గతంలో ఇంటర్వ్యూలలో కూడా ఈ విషయాన్ని చెప్పానని గుర్తు చేసుకున్నారట. జగన్ తనకు పిలిచి పిల్లనిచ్చినట్లుగా ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని.. అప్పుల్లో కూరుకుపోయిన తాను.. మళ్లీ కోలుకునే అవకాశం వచ్చిందన్నారట.తాను రాజకీయాల్లో శకునిలాంటివాడినని జయమంగళ వెంకటరమణ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో అన్నారట. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీలు.. వైఎస్సార్‌సీపీని వీడి జనసేన పార్టీలోకి వెళ్లారుగా.. అక్కడ శకునిలా పనిచేస్తున్నారా అంటూ సరదాగా అన్నారట. తనకు 2014లో టీడీపీ టికెట్ కేటాయించి ఉంటే.. అప్పుడే మంత్రిని అయ్యేవాడినని వెంకటరమణ ఎమ్మెల్సీలతో అన్నారట. దీనికి ఓ కారణం చెప్పుకొచ్చారట.. 2014 ఎన్నికల తర్వాత మంత్రి అయిన కొల్లు రవీంద్ర కంటే తాను సీనియర్‌ని అని ప్రస్తావించారట. కానీ తాను గెలిచే కైకలూరు సీటును కామినేని శ్రీనివాస్‌కు ఇచ్చారని గతంలో జరిగిన అంశాన్ని గుర్తు చేసుకున్నారట.మరోవైపు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో.. రాజమహేంద్రవరం రూరల్ టీటీడీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మంత్రి లోకేష్‌ల మధ్య సరదా




సంభాషణ జరిగింది. బుచ్చయ్య తాత అంటూ లోకేష్ పలకరించారు.. ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని సరదాగా మాట్లాడారు. 'బుచ్చయ్య తాత కళ్లజోడు గోల్డ్, వాచ్ గోల్డ్, రింగ్ గోల్డ్, ఫోన్ గోల్డ్, పెన్ గోల్డ్, మనిషి కూడా గోల్డ్, ఆయన వేసుకున్న షర్ట్ మాత్రం పూర్తి స్టైలిష్ షర్ట్' అన్నారట లోకేష్. ఆ వెనుక ఉన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్.. 'రాజకీయాల్లో బుచ్చయ్య గారు ఓల్డ్' అంటూ సరదాగా అన్నారట. దీంతో అసెంబ్లీ లాబీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నవ్వుకున్నారట. మొత్తం మీద అసెంబ్లీ వాడీవేడి చర్చలు మాత్రమే కాదు.. సరదా సంభాషణలు జరుగుతున్నాయి.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Invisible wars and organised crime: India's battle beyond the battlefield


I have consistently maintained that organised terrorism is a complex low-cost war and not a crime of rage or passion. Terrorists kill unarmed civilians by stealth and deception. They abuse wider trust among communities. They seek to degrade the identity of victims and destroy the faith of people in the ability of their state to protect them. Terrorism seeks to paralyse and cripple the all-round potentials and capacities of a state and society. But a deeper examination suggests that it is also a potent weapon of geopolitics.Hence, neither the conventional military means nor the routine criminal justice system is in a position to eradicate the threat of terrorism in a definitive time frame and that too at sustainable material-human costs. The Pakistani military has built an elaborate transnational support structure for Islamic terrorism to attack India. It seeks to fracture our national cohesion and destroy the security of our public spaces to cripple our optimal rise as a nation. Terrorism may have generated a degree of boomerang impact for Pakistan, where some of its proxies have turned against it, but it has consistently and consciously nurtured terrorism to deploy it against India.A terror attack on the soil of any nation indicates the failure or incapacity of at least some of its institutions. Under these circumstances, a military response is the only option. Successful military attacks on terrorists and their infrastructure help prevent further attacks at least temporarily. But given the symbiotic linkages of terrorism with organised crime and radicalism at one end and geopolitics at the other, I doubt that military strikes are sufficient to eliminate the threat of terrorism. Besides, over-reliance on conventional military means against irregular war of any shade drains national energies, impacting long-term capacities.A total military victory against terrorism may be possible only at exorbitant material, human and developmental costs. A developing nation that depends largely upon imported hardware for its military security has to be particularly careful. Terrorists are low-cost dispensable proxies of terror perpetrators. A large pool of radicalised youth, alongside easy access to weapons and dirty cash, shall ensure an abundant supply of terrorists willing to kill and die in the name of Islam.Hence, the Indian state has to explore effective, innovative and sustainable strategies to win this war within a definite time frame. Prime Minister has been consistently highlighting the twin threat of organised crime and radicalism alongside terrorism. It is assessed that organised crime may be generating hundreds of billions of dollars of dirty money in India itself to feed local and regional infrastructure of terrorism. Organised criminals are suspected of subverting the integrity of state institutions not only in the developing world but to some extent even in the developed world. The entire phenomenon is so clandestine and fluid that the real global masterminds of organised crime can never be pinned down.As per the Cost War project of Brown University, the United States has spent nearly 8 trillion dollars in the war against terror, which also involved human casualties of around 5 million. Yet the war remained inconclusive. The resultant hit to the US economy depleted its capacity to dominate the world the way it had done in the previous century. It conceded an edge to China in many of the cutting-edge advanced technologies. The hidden complexities of Pak-linked Islamic terrorism may also be formidable. Despite the detection of Osama Bin Laden in Pakistan, there was no serious consequence for the Pakistani military. This generates an apprehension that powerful global forces consider Pakistan's terror capacity as an effective weapon to pursue their geopolitical agenda. We have a very professional military. Pakistan is no match for us. Even impartial global media, including the anti-India New York Times, has confirmed precision strikes of targets deep inside Pakistan territory by Indian defence forces. They have also exposed the bluff and falsehood of Pakistani counter-claims of hitting Indian targets.Yet Pakistan's unfettered access to advanced Chinese weapons may potentially dilute our advantage. Besides, the Pak military is least committed to its people. Its senior functionaries continue to enrich themselves through dirty and deniable means. They con their masses and serve the agenda of other powerful global forces. Pakistan shall continue to retain its utility for certain global powers who will never let it sink completely. Hence, despite the discontinuation of military supplies to Pakistan by the West, it is assessed that sections of powerful incumbents within their establishments may be having an illicit nexus with the Pak deep state.On the other hand, India is indeed being bled through thousands of invisible cuts. Apart from external enemies, many influential locals may - knowingly or unknowingly — be doing the same. This is what explains our relatively deficient output on most parameters of governance and national power compared to China. This is even though we are an open and competitive society and they are an opaque and authoritarian state. The primary culprit in this direction is bound to be a higher degree of subversion, backed by global organised crime networks. Clandestine



global organised crime networks derive their strength from subverted criminal- justice systems in the developing world. It allows them to run parallel regimes in selected pockets and sectors through their proxies. They do not merely infiltrate key institutions but succeed in even hijacking them. It helps neuter the overall capacities of the concerned state to optimally empower and protect itself.This phenomenon is particularly glaring in most of South America and parts of Africa. But our challenges may be formidable given the sheer geopolitics of the region and the extent of radicalisation amongst Muslim youth amidst Pakistani capacity to aggregate and coordinate terror and organised crime networks.Hence pursuit of our Prime Minister's aspiration for zero tolerance for terrorism calls for a larger transformation of our systems and psyche. We need a model of governance that optimises our economic and technological strength at a faster pace to bolster our capacities in the sphere of national security. Simultaneously we must focus on innovative strategies to deter and win all shades of irregular, hybrid, covert or even conventional warfare at sustainable costs to protect our growth and developmental goals and potentials.


# Klaus Schwab: The Oracle of Davos falls

World Economic Forum, once seen as a summit of global solutions is turning out to be curated illusion — where altruism was performance, and power wore the mask of benevolenceEach year, the anointed elite flew to Davos to witness Klaus Schwab's pageantry — where lofty proclamations drowned out the unresolved crises of poverty, health emergencies, and food insecurity. They gathered in alpine luxury, more suited to honeymoons than humanitarian reckoning, to moralise about catastrophes unfolding continents away. The spectacle revealed not merely paradox, but a deliberate choreography of geopolitical theatre — where privilege cloaked itself in altruism and global suffering was repurposed as elite currency.Klaus Schwab, the architect of this icy Olympus, the World Economic Forum's omnipresent paterfamilias, has long styled himself as the cerebral messiah of stakeholder capitalism. With almost oracular cadence, he declared: "The pandemic represents a rare but narrow window of opportunity to reflect, reimagine, and reset our world." It was the kind of proclamation that sounded benevolent to some and Machiavellian to others. To his admirers, he was a prophet of multilateralism and sustainable development; to his critics, a grandiose technocrat cloaked in the language of humanism, who sought not to dismantle the system of inequity but to rebrand it.Schwab's legacy, now embroiled in scandal and precipitous retreat, was always a palimpsest: the elegant prose of visionary change obscuring darker subtexts of elitism, opacity, and manipulation. The recent whistleblower allegations — detailing misuse of institutional funds, methodological tampering in flagship reports, and attempts to solicit a Nobel Peace Prize, have only validated the long-held suspicions of those who viewed Davos as a vaudeville of virtue signalling. The Financial Times called it a "downfall in Davos," yet it is not merely the toppling of a man, but the implosion of a grand narrative that spanned five decades.One cannot ignore the irony that the very man who exhorted the world to "build back better" is accused of bending institutional mechanisms to bolster personal prestige. That Schwab allegedly altered the methodology of the Global Competitiveness Report to curry favour with petulant governments speaks volumes-not only about his imperium within the WEF but about the pliability of 'truth' within the elite consensus. "Over the years I continued to engage with the methodology to improve and maintain the credibility of the report," Schwab protested. But in the realm of epistemic governance, "engagement" too often becomes a euphemism for expedient distortion.That Schwab's decline coincides with his octogenarian twilight lends the entire episode a tragic Shakespearean air-Lear exiled from his castle not by storm or sword, but by memo. A figure who once dined with monarchs and ministers now pens rebuttals to anonymous emails and threatens defamation lawsuits. His supporters insist he is the target of "character assassination"; others call it a karmic revelation. In his April 1st, email to the trustees, Schwab remarked with characteristically self-assured solemnity, "It is evident that I do not have to strive any more to create a legacy." And yet now, with his departure expedited and ignominy encroaching, that legacy appears less a monument and more a mausoleum. Few remember that Schwab's intellectual lineage was forged not merely in the groves of academia but in the grey spaces between policy, industry, and ideological hegemony.His 1971 book Modern Enterprise Management in Mechanical Engineering proposed the then-novel idea that corporations ought to serve all stakeholders, not just shareholders. On the surface, this was prescient. But the WEF he built around that idea became a quasi-aristocracy of corporate nobles, where virtue was worn as adornment and seldom as a burden. He mastered the theatre of global benevolence, wrapping laissez-faire capitalism in the warm hues of inclusivity and green ambition.In Davos, climate activists mingled with oil executives, AI ethicists with surveillance capitalists. To attend was to be consecrated among the responsible elite — a spectacle of noblesse oblige, where the powerful confessed the sins of others while affirming




their salvific role.Behind the curtains of this alpine symposium, Schwab reportedly centralised control, maintaining a grip so unrelenting that one senior WEF member remarked: "He should have left years ago, but he obviously couldn't. I am sure he'll fight tooth and nail." That insight now reads as prophecy, as Schwab's once — invulnerable façade disintegrates under the weight of new probes, internal dissent, and boardroom tremors.To speak of Schwab without addressing the WEF's governance is to narrate Hamlet without Denmark. The 2015 Swiss designation of WEF as an "international organisation for public-private cooperation"— complete with tax privileges and special legal status-revealed not neutrality, but institutional sanctification of elite opacity. The requirement that a Schwab family member remain on the board perpetuates not merely nepotism, but a dynastic arrogance that belies the Forum's democratic posturing. What began as an initiative for transnational dialogue became, over time, an ecclesiastic council for technocratic orthodoxy. And still, despite these revelations, Schwab clings to the mythos of personal sacrifice: he waived bonuses, accepted below — market salaries, and saw his spouse offer unpaid labour. One is reminded of Talleyrand's dictum: "They have learned nothing and forgotten nothing." That Schwab, in the end, saw his predicament through the lens of personal martyrdom rather than institutional accountability is less surprising than it is depressingly emblematic.Uncommonly recounted is Schwab's fierce control over the Forum's narrative architecture. Staff have long whispered of ghostwritten books produced under WEF auspices, generating royalties attributed to Schwab, marketing funded by the Forum, and arguments constructed by its analysts. While commonplace in think tanks, the scale and lack of disclosure here were part of a broader pattern: an empire of ideas with a singular sovereign. Even his aspirational bid for a Nobel Peace Prize-allegedly encouraged by staff at his behest-reveals a man intoxicated not only by influence but by immortality.What remains of Klaus Schwab's WEF is uncertain. Børge Brende and Peter Brabeck-Letmathe may attempt to re-legitimise its mission, dust off its public trust and reaffirm its relevance. But among the Forum's financiers and acolytes, there is growing apprehension: does Davos remain magnetic without its high priest? One insider put it plainly: "That is the biggest worry at the moment. Does it die with him or stick to WEF?"As Klaus Schwab recedes into the footnotes of history, his final chapter remains unwritten-perhaps he will pen memoirs to catalogue his intentions and proclaim his innocence. Yet, even if he evades formal censure, the myth he so carefully constructed is unravelling. He may be remembered less for the ideals he championed than for the grand illusion he perpetuated: that Davos was a fortress of solutions rather than a gilded stage of detached spectacle. Men like Schwab are often seen as the disease itself, but in truth, they are the symptoms-the parasites-deeply versed in the art of manipulation, thriving within societies long afflicted by such endemic corruption.Like all ideologues who outlive their eras, Schwab is not merely fading; he is being unmasked, his carefully woven illusions stripped away by the very crises he sought to orchestrate. The page turns, and the Forum endures, but the man who made it immortal now stands conspicuously mortal, and the mountain echoes differently when its oracle falls silent.







# ఒకవేళ మ్యాచ్ రద్దయితే పరిస్థితి ఏంటి?




శ్రీలంక వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం(ఫిబ్రవరి 15) జరగాల్సిన భారత్-పాకిస్థాన్ హైవోల్టేజ్ మ్యాచ్‌పై వరుణుడి నీలినీడలు కమ్ముకున్నాయి. కొలంబోలో జరగబోయే ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉందని శ్రీలంక వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఆదివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు 50 నుంచి 70 శాతం వరకు కురిసే అవకాశం ఉంది. మ్యాచ్ ప్రారంభమయ్యే రాత్రి 7 గంటల సమయంలో భారీ వర్షం పడితే టాస్ పడటం కూడా కష్టమేనని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ కీలక మ్యాచ్ రద్దయితే సమీకరణాలు ఎలా ఉంటాయో తెలుసుకుందాం .ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ నిర్వహించడం సాధ్యం కాకపోతే ఐసీసీ నిబంధనల ప్రకారం ఇరు జట్లకు ఒక్కో పాయింట్ కేటాయిస్తారు. ఇదే జరిగితే పాకిస్థాన్‌కు కలిసొచ్చే అంశం.ప్రస్తుతం భారత్, పాక్ రెండు జట్లు తమ మొదటి రెండు మ్యాచ్‌లు గెలిచి 4 పాయింట్లతో ఉన్నాయి. మ్యాచ్ రద్దయి తలో పాయింట్ వస్తే ఇరు జట్ల ఖాతాలో 5 పాయింట్లు చేరుతాయి. దీనివల్ల భారత్, పాకిస్థాన్ నేరుగా సూపర్-8 దశకు క్వాలిఫై అవుతాయి.భారత్-పాక్ మ్యాచ్ రద్దయి ఆ రెండు జట్లు సూపర్-8కి చేరితే.. గ్రూప్-ఏలోని మిగిలిన మూడు జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వస్తుంది. 3 మ్యాచ్‌ల్లో 2 పాయింట్లతో ఉన్న అమెరికా, తన తదుపరి మ్యాచ్ గెలిచినా గరిష్టంగా 4 పాయింట్లకే చేరుకుంటుంది. మరోవైపు నెదర్లాండ్స్ జట్టు ఇప్పటివరకు 2 పాయింట్లతోనే ఉంది.. తదుపరి మ్యాచ్ గెలిచినా భారత్, పాక్ కంటే వెనుకబడతారు. ఆడిన 2 మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయి 0 పాయింట్లతో ఉన్న నమీబియాకు ఇప్పటికే అవకాశాలు మూసుకుపోయాయి.ఐసీసీ నిబంధనల ప్రకారం టీ20 వరల్డ్ కప్ 2026లో గ్రూప్ దశ మ్యాచ్‌లకు అలాగే సూపర్-8 మ్యాచ్‌లకు రిజర్వ్ డే లేదు. కేవలం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు మాత్రమే రిజర్వ్ డే కేటాయించారు. ఒకవేళ ఆదివారం మ్యాచ్ జరగకపోతే క్రికెట్ అభిమానులకు నిరాశ తప్పదు. అయితే మ్యాచ్ ఫలితం తేలితే మాత్రం గెలిచిన జట్టు నేరుగా సూపర్-8కి వెళు_ంది, ఓడిన జట్టు తన తదుపరి మ్యాచ్ వరకు వేచి చూడాల్సి ఉంటుంది.

## 'ఇకపై 24 గంటలూ జోకులు వేయను!': అసలు రహస్యం బయటపెట్టిన ఇషాన్ కిషన్

ప్రస్తుతం టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు విజయకేతనం ఎగురవేస్తుంటే.. అందులో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ పాత్ర అత్యంత కీలకంగా మారింది. గతంలో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడినా నిలకడలేమితో సతమతమైన ఇషాన్ కిషన్.. ఇప్పుడు మాత్రం పూర్తి భిన్నంగా దుమ్మురేపుతున్నాడు. ముఖ్యంగా నమీబియాపై కేవలం 24 బంతుల్లోనే 61 పరుగులు చేసి విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థి బౌలర్లను హడలెత్తించాడు. తన ఆట తీరులో వచ్చిన ఈ అనూహ్య మార్పు గురించి ఇషాన్ కిషన్ స్వయంగా వివరిస్తూ.. తన సక్సెస్ వెనుక ఉన్న 'మెంటల్ గేమ్' గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ఒకప్పుడు టీమిండియాలో అత్యంత అల్లరి చేసే ఆటగాడిగా ఇషాన్ కిషన్‌కు పేరుండేది. ఎప్పుడూ నవ్వుతూ తోటి ఆటగాళ్లతో సరదాగా గడుపుతూ ఉండే ఇషాన్ కిషన్.. ఇప్పుడు మాత్రం చాలా సీరియస్‌గా మారిపోయాడు. "గతంలో నేను 24 గంటలూ ఏదో ఒక జోక్ వేస్తూ, సరదాగా గడిపేవాడిని.. కానీ ఇప్పుడు మైదానం లోపల, బయట కూడా చాలా ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నాను" అని ఇషాన్ కిషన్ పేర్కొన్నాడు. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోవడం, కెరీర్‌లో ఎదురైన ఒడిదుడుకులు తన కళ్లు తెరిపించాయని.. క్రమశిక్షణ లేని ఆట ఎంత నష్టాన్ని కలిగిస్తుందో అర్థం చేసుకున్నానని కిషన్ నిజాయితీగా అంగీకరించాడు.ఇషాన్ కిషన్ ఫామ్‌లోకి రావడంలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. గంభీర్ తన కఠినమైన క్రమశిక్షణకు, దూకుడుకు పేరుగాంచిన వ్యక్తి. ఇషాన్ కిషన్ మాటల్లో చెప్పాలంటే.. గంభీర్ ఇచ్చిన 'క్లాస్' అతని ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసింది. క్రికెట్ అంటే కేవలం ఫోర్లు, సిక్సర్లు కొట్టడమే కాదు, మానసిక దృఢత్వం కూడా అని గంభీర్ కిషన్‌కు నూరిపోశాడు. ప్రతి బంతిని కొట్టాలనే ఆరాటం కంటే, వికెట్ విలువ తెలుసుకోవాలని గంభీర్ చేసిన సూచనలు ఇప్పుడు కిషన్ బ్యాటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.నమీబియాపై జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ లేని లోటు తెలియకుండా, టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరు (86/1) నమోదు చేయడంలో ఇషాన్ కిషన్ కీలక పాత్ర పోషించాడు. గతంలో రెండు మూడు డాట్ బాల్స్ పడితే ఒత్తిడికి లోనై వికెట్ పారేసుకునే బలహీనత అతనికి ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం.. "జట్టులో భారీ హిట్టర్లు ఉన్నప్పుడు డాట్ బాల్స్ పడినా టెన్షన్ పడాల్సిన అవసరం లేదు" అనే ఆత్మవిశ్వాసంతో ఆడుతున్నాడు. జేజే స్మిత్ వేసిన ఓవర్‌లో 4 సిక్సర్లు కొట్టిన తీరు చూస్తుంటే, అతను ఎంతటి పరిణతి చెందిన బ్యాటర్‌గా మారాడో అర్థం చేసుకోవచ్చు.గత కొంతకాలంగా టీమిండియాలో వికెట్ కీపర్ స్థానం కోసం సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. సంజూ శాంసన్ అడపాదడపా మెరిసినా, ఇషాన్ కిషన్ ఇప్పుడు చూపిస్తున్న నిలకడ అతన్ని రేసులో చాలా ముందుకు తీసుకెళ్లింది. తన టెక్నిక్‌ను మెరుగుపరుచుకోవడంతో పాటు మానసిక స్థితిని మార్చుకోవడం వల్ల ప్రస్తుతం ఇషాన్ కిషన్ భారత జట్టులో మొదటి ప్రాధాన్యత కలిగిన వికెట్ కీపర్-బ్యాటర్‌గా అవతరించాడు. తన తప్పులను సరిదిద్దుకుని, సరికొత్త ఉత్సాహంతో ఆడుతున్న ఇషాన్ కిషన్ ఫామ్, వరల్డ్ కప్ నెగ్గాలనే భారత్ ఆశలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది.

# 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీ రివ్యూ

**నటీనటులు: సంతోష్ శోభన్ - మానస వారణాసి - రాజీవ్ కనకాల - యోగిబాబు - గోపరాజు రమణ - తదితరులు**

**సంగీతం: ఆదిత్య రవీంద్రన్**

**ఛాయాగ్రహణం: దినేష్ పురుషోత్తమన్**

**నిర్మాణం: యువి క్రియేషన్స్**

**కథ - స్క్రీన్ ప్లే - దర్శకత్వం: అశ్విన్ చంద్రశేఖర్**




**మంచి నటుడిగా పేరు తెచ్చుకున్నప్పటికీ.. ఓటీటీలో వచ్చిన 'ఏక్ మిని కథ' మినహాయిస్తే హీరోగా థియేటర్లలో హిట్టు రుచి చూడక ఇబ్బంది పడుతున్నాడు యంగ్ హీరో సంతోష్ శోభన్. తొలి చిత్రం 'దేవకీ నందన వసుదేవ'తో షాక్ తిన్న అమ్మాయి మానస వారణాసి. ఈ ఇద్దరూ జంటగా తమిళ కుర్రాడైన అశ్విన్ చంద్రశేఖర్ దర్శకుడిగా తొలి ప్రయత్నంలో రూపొందించిన చిత్రం.. కపుల్ ఫ్రెండ్లీ. ప్రేమికుల దినోత్సవ కానుకగా వచ్చిన లవ్ స్టోరీ ప్రేక్షకులను ఎంతమేర మెప్పించిందో చూద్దాం.**

**కథ:** శివ (సంతోష్ శోభన్) చదువు పూర్తి చేసినా ఉద్యోగం దొరక్క ఇబ్బందిపడుతుంటాడు. బతుకు తెరువుకోసం అతను చెన్నైలో బైక్ ట్యాక్సీ నడుపుకుంటూ ఉంటాడు. మిత్ర (మానస వారణాసి)కి ఇంట్లో పెళ్లి చేస్తాం అనడంతో అది తప్పించుకోవడానికి జాబ్ పేరుతో చెన్నైకి వస్తుంది. అనుకోకుండా తన హాస్టల్ ఖాళీ చేయాల్సి రావడంతో శివ బైక్ మీద తిరుగుతూ కొత్త హాస్టల్ కోసం వెతికినా ఫలితం లేకపోకపోతుంది. దీంతో శివ మీద నమ్మకముంచి తన రూంకే వెళ్లి దాన్ని షేర్ చేసుకోవడానికి సిద్ధపడుతుంది. ఐతే కొని రోజులకు ఇద్దరూ ప్రేమలో పడి లివిన్ కు రెడీ అవుతారు. తర్వాత శివకు ఉద్యోగం వస్తుంది కానీ.. మిత్ర మాత్రం ఖాళీగానే ఉంటుంది. ఈ క్రమంలో ఇద్దరికీ గొడవ వచ్చి విడిపోయే పరిస్థితి వస్తుంది. మరి శివ-మిత్ర మళ్ళీ కలుస్తారా లేదా? వీళ్ళ లివ్ ఇన్ రిలేషన్ గురించి ఇంట్లో వాళ్లకు ఎలా తెలుస్తుంది? తర్వాత ఏం జరుగుతుంది? ఈ ప్రశ్నలన్నిటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం – విశ్లేషణ:** 'కపుల్ ఫ్రెండ్లీ' టైటిల్ ను మార్చి 'ఫ్రెండ్లీ కపుల్' అని పెడితే ఈ సినిమాకు 'యు/ఎ' సర్టిఫికెట్ ఇస్తామని సెన్సార్ బోర్డు చెప్పినా.. అందుకు ఒప్పుకోకుండా ఆ టైటిలే కొనసాగించి 'ఎ' సర్టిఫికెట్ తీసుకుంది చిత్ర బృందం. ట్రైలర్లో ఇంటిమేట్ సీన్ల ఛాయలు కనిపించడంతో 'ఎ' సర్టిఫికెట్ ఉండడం ప్లస్ అవుతుందనుకున్నారేమో.. ఇది యూత్ కోసం తీసిన మసాలా సినిమా కావచ్చు అని సందేహించిన వాళ్లూ ఉన్నారు. ఐతే ఈ చిత్రంలో లిప్ లాక్స్ ఉన్నాయి.. బెడ్ రూమ్ సీన్సూ ఉన్నాయి. కానీ అవి యువతను ఉద్రేకపరచడానికి వేసిన 'మసాలా' ఎంతమాత్రం కాదు. సినిమా చూసిన ఎవ్వరికైనా అవి కథలో భాగంగా.. కథకు అవసరంలా.. రియలిస్టిగ్గా అనిపిస్తాయే తప్ప వాటిని మరో దృష్టితో చూడరు. టైటిల్ మార్చకపోవడంలోనే కాదు.. కథను నిజాయితీగా చెప్పడంలోనూ 'కపుల్ ఫ్రెండ్లీ' టీం ఎక్కడా రాజీ పడలేదు. నేటితరం అబ్బాయిలు.. అమ్మాయిల మనస్తత్వాలకు అద్దపడుతూ.. ఈ కాలం రిలేషన్షిప్స్ మీద మెచ్యూర్డ్ టేక్ లాగా అనిపిస్తుంది 'కపుల్ ఫ్రెండ్లీ'. ఈ మధ్య కాలంలో తెలుగులో ఇంత వాస్తవికంగా.. ఆహ్లాదకరంగా.. పరిణతితో ప్రేమకథను డీల్ చేసిన సినిమాలు అరుదే.

ఒక అబ్బాయి.. అమ్మాయి కలిసి లివిన్లో ఉండే నేపథ్యంలో కథలు తెలుగు తెరపై కొత్తేమీ కాదు. కానీ ఈ తరహా కథలు అనగానే వాటిని తీసే విధానం.. ప్రేక్షకులు చూసే కోణమే వేరు. ఈ తరహా కథను చాలా సిన్సియర్ గా చెప్పిన సినిమాగా 'కపుల్ ఫ్రెండ్లీ' నిలుస్తుంది. ఇందులో హీరో – హీరోయిన్ పాత్రల పరిచయం దగ్గర్నుంచి కొత్తగా అనిపిస్తాయి. ఇది సినిమా అనే ఫీలింగ్ మొదట్లోనే కొట్టుకుపోతుంది. నిజంగా ఒక అబ్బాయి-అమ్మాయి మధ్య నడిచే కథను వాళ్ల పక్కనే ఉండి చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తుంది. ఎక్కడా వాతావరణం కృత్రిమంగా అనిపించకుండా.. రియల్ లొకేషన్లలో సినిమా తీయడం.. సంభాషణల దగ్గర్నుంచి అన్నీ సహజంగా అనిపించడం వల్ల ఈ కథతో పాత్రలతో ఈజీగా ట్రావెల్ చేస్తాం. ఇలాంటి పాత్రలు.. కథాకథనాలు కొత్తగా అనిపించకపోయినా.. ట్రీట్మెంట్ మాత్రం ఫ్రెష్ గా అనిపించడం వల్ల సన్నివేశాలు ఆహ్లాదకరంగా అనిపిస్తాయి.

ప్రథమార్ధం అంతా ప్రేమకథ సరదాగా హుషారుగా సాగితే.. ఎమోషన్ల మీద నడిచే సెకండాఫ్ సీరియస్ గా అనిపిస్తుంది. ఇలాంటి ఫీల్ గుడ్ సినిమాల్లో పతాక సన్నివేశాలను మనం ఒకలా ఊహించుకుంటాం. కానీ తమిళ దర్శకుడైన అశ్విన్ చంద్రశేఖర్ క్లైమాక్సుకు తమిళ టచ్ ఇచ్చాడు. చివరికి గుండె బరువెక్కుతుంది. కన్నీళ్లు కూడా వస్తాయి. ఒకప్పుడంటే ఇలాంటి ఘట్టాలను మన ప్రేక్షకులు జీర్ణించుకునేవాళ్లు కాదు. కానీ ఇప్పుడు అంగీకరిస్తున్నారు కాబట్టి అది సినిమాకు ప్రతికూలత కాదు. చాలా వరకు రియలిస్టిగ్గా సాగే సినిమాలో కొన్ని చోట్ల స్వేచ్ఛ తీసుకున్నారు. ఎలాంటి పరిచయం లేని ఓ బైక్ ట్యాక్సీ నడుపుకునే వ్యక్తిని నమ్మి ఓ అమ్మాయి.. రోజంతా తనతో బైక్ మీద తిరగడం.. తనకు హాస్టలే దొరక్కపోవడం.. తనతో గదిని పంచుకోవడం లాంటివి కొంచెం అతిగా అనిపిస్తాయి. సినిమాలో కొంచెంత తమిళ ఫ్లేవర్ ఎక్కువైనట్లు అనిపిస్తుంది. ప్రథమార్ధం ఉన్నంత వేగంగా సెకండాఫ్ లేదు. కొంచెం సాగతీతగా అనిపిస్తుంది. కానీ హీరో హీరోయిన్ల కథలోనే కాక హీరో అన్నావదినల తాలూకు ఎమోషన్ కూడా పండింది. ఓవరాల్ గా 'కపుల్ ఫ్రెండ్లీ' గత కొన్నేళ్లలో తెలుగులో వచ్చిన స్పెషల్ లవ్ స్టోరీల్లో ఒకటిగా నిలుస్తుంది.

**నటీనటులు:** సంతోష్ శోభన్ రెండేళ్లకు పైగా గ్యాప్ తీసుకున్నందుకు మంచి ఫలితమే వచ్చింది. మంచి కథను ఎంచుకున్నాడు. ఆ ఎంచుకున్న కథ కోసం నటుడిగా ఏం చేయాలో అదంతా చేశాడు. అతను ఎంతో ఇన్వాల్వ్ అయి చేసిన సినిమా అని సినిమా అంతటా కనిపిస్తూనే ఉంటుంది. ఎంతో పరిణతితో తన పాత్రను పోషించాడు సంతోష్. ఇటు సరదా సన్నివేశాల్లోనే కాక అటు ఎమోషనల్ సీన్లలో చాలా బాగా నటించాడు. మానస వారణాసి హీరోకు దీటుగా నిలబడింది. కొన్ని సన్నివేశాల్లో సంతోష్ ను డామినేట్ చేసింది. సినిమాకు ఆమె ప్రత్యేక ఆకర్షణ. అందంతోనే కాక అభినయంతోనూ ఆకట్టుకున్న మానస రూపంలో తెలుగు సినిమాకు ఓ మంచి తెలుగు హీరోయిన్ దొరికినట్లే. రాజీవ్ కనకాల తండ్రి పాత్రలో మంచి పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. గోపరాజు రమణ కూడా బాగా చేశాడు. యోగిబాబు.. మరో నటుడు అక్కడక్కడా నవ్వించే ప్రయత్నం చేసారు.

**సాంకేతిక వర్గం:** టెక్నికల్ గా కూడా 'కపుల్ ఫ్రెండ్లీ' మెప్పిస్తుంది. దినేష్ పురుషోత్తమన్ సినిమాటోగ్రఫీ బాగుంది. రియల్ లొకేషన్స్ లో షూట్ చేయడంతో నేచురల్ విజువల్స్ వచ్చాయి. ఆదిత్య రవీంద్రన్ సంగీతం సినిమాకు ఆకర్షణగా మారింది. సన్నివేశాలను ఎలివేట్ చేసేలా ఆహ్లాదకరమైన పాటలు.. నేపథ్య సంగీతం అందించాడు. యువి వారి నిర్మాణ విలువలు బాగున్నాయి. అశ్విన్ చంద్రశేఖర్ కొత్త దర్శకుడైనా అందంగా.. పరిణతితో ఈ ప్రేమకథను డీల్ చేశాడు. ఆధునిక ప్రేమల మీద చక్కటి అవగాహనతో యూత్ కనెక్ట్ అయ్యేలా స్టోరీని నడిపించిన అతను.. ఇంటిమేట్ సీన్లయినా కథకు అవసరమైన స్థాయిలోనే ఉపయోగించుకున్నాడు. సెకండాఫ్ లో కొంత ల్యాగ్.. అక్కడక్కడా సినిమాటిక్ లిబర్టీస్ తీసుకోవడం తప్పిస్తే.. దర్శకుడి పనితనానికి మంచి మార్కులు పడతాయి.

# 'కపుల్ ఫ్రెండ్లీ' వారణాసి మ్యాజిక్.. క్లిక్కయ్యేలా ఉందే..



టాలీవుడ్‌లో హీరోయిన్ అనగానే గ్లామర్, సాంగ్స్, కలర్‌ఫుల్ కాస్ట్యూమ్స్ గుర్తొస్తాయి. కానీ ఈ మధ్య కాలంలో ఆడియన్స్ టేస్ట్ మారుతోంది. కేవలం లుక్స్‌తోనే కాకుండా నటనతో మెప్పించే అమ్మాయిల కోసం వెతుకుతున్నారు. సరిగ్గా ఇలాంటి టైమ్‌లో 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మానస వారణాసి' ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈరోజు ప్రేమికుల రోజు కానుకగా థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ, ఒక క్లాసిక్ లవ్ స్టోరీలా ఫీల్ ఇస్తోంది.యూవీ కాన్సెప్ట్స్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమాలో సంతోష్ శోభన్ నటన గురించి మనందరికీ తెలిసిందే. కానీ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు ప్రధానంగా మాట్లాడుకుంటున్న పేరు మానస వారణాసి. సాధారణంగా మిస్ ఇండియా టైటిల్ విన్నర్ అంటే చాలా గ్లామరస్‌గా, మోడ్రన్ గా ఉంటుందని అందరూ ఊహిస్తారు. కానీ మానస మాత్రం ఈ సినిమాలో కంప్లీట్ నేచురల్ లుక్‌లో కనిపించి అందరినీ సర్ప్రైజ్ చేసింది.పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న ఇలాంటి క్యారెక్టర్‌లో మానస వారణాసి ఒదిగిపోయిన తీరు ఫ్యామిలీ ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అవుతోంది. ఎక్కడా అతి లేని నటన, చాలా సెటిల్డ్‌గా హావభావాలు పలికించడం ఈమెకు పెద్ద ప్లస్ పాయింట్ అయ్యింది. కేవలం ఈవెంట్లలో హడావుడి చేసే హీరోయిన్ల కంటే, స్క్రీన్ మీద ప్రాణం పోసే నటీమణులు కావాలనుకునే వారికి మానస ఒక బెస్ట్ ఆప్షన్ లా కనిపిస్తోంది. టాలీవుడ్‌కు ఒక పక్కా లోకల్ బ్యూటీ దొరికిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.చెన్నై బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో ఒక జంట పెళ్లికి ముందు ఎదుర్కొనే మానసిక సంఘర్షణను మానస తన కళ్లతోనే పలికించింది. హారర్ థ్రిల్లర్లు, యాక్షన్ సినిమాల మధ్య ఒక ప్రశాంతమైన ప్రేమకథను చూడాలనుకునే వారికి ఈమె నటన ఒక రిలీఫ్ లా అనిపిస్తోందనే కామెంట్స్ వస్తున్నాయి. మేకప్ తక్కువగా ఉన్నా, తన నేచురల్ బ్యూటీతోనే కుర్రాళ్ల మనసు దోచుకుంటోంది. ఒక సిన్సియర్ లవ్ స్టోరీకి ఉండాల్సిన వెయిట్ అంతా ఈమె తన భుజాల మీద మోసింది.సినిమా ప్రమోషన్ల టైమ్‌లో సంతోష్ శోభన్ చెప్పినట్లుగానే, వీరిద్దరి మధ్య ఉన్న కెమిస్ట్రీ ఈ కథకు వెన్నెముకలా నిలిచింది. ప్రభాస్ వంటి స్టార్ హీరో ఈ మూవీ ట్రైలర్ ను మెచ్చుకోవడానికి ఒక కారణం ఇందులోని రియలిస్టిక్ ఫీల్ కూడా అయ్యుంటుంది. కేవలం హీరోయిన్ అంటే ఒక కమర్షియల్ ఎలిమెంట్ లా కాకుండా, కథను నడిపించే ఒక ముఖ్యమైన పాత్రగా మానస తనను తాను ప్రూవ్ చేసుకుంది.ఇక 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీ మానస వారణాసి కెరీర్‌కు గట్టి పునాది వేసేలా ఉంది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా, ఒక నటిగా మాత్రం ఆమెకు ఫుల్ మార్కులు పడిపోయాయి. టాలీవుడ్‌లో ఇలాంటి టాలెంట్ ఉన్న హీరోయిన్లు మరిన్ని మంచి కథలతో వస్తే మంచి ఫ్యూచర్ ఉంటుంది. మరి అమ్మడు ఎలాంటి అడుగులు వేస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM